**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎ.రాజశేఖర్ రెడ్డి**

**ఆర్బిట్రేషన్ అప్లికేషన్ నెం. 68/2019**

**ఉత్తర్వు:**

దరఖాస్తుదారుడు మెస్సర్స్ ఇందు ఈస్టర్న్ ప్రొవిన్స్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, దాని డైరెక్టర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు, ప్రతివాది తెలంగాణ హౌసింగ్ మండలి (క్లుప్తముగా 'టిహెచ్ బి') (గతంలో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ మండలి), దాని వైస్ చైర్మన్ మరియు హౌసింగ్ కమిషనర్ చే ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

2. ప్రస్తుత దరఖాస్తును ఆర్బిట్రేషన్ అండ్ కన్సిలియేషన్ యాక్ట్ 1996 (క్లుప్తంగా 'యాక్ట్') లో ని సెక్షన్ 11 (5) మరియు (6) ఆర్బిట్రేటర్ల నియామక పధకము,1996 కింద దాఖలు చేయడం జరిగింది. అట్టి ఆర్బిట్రేటర్ ను డెవలప్మెంట్ అగ్రిమెంట్-కమ్-జిపిఎ క్లాజ్ 20.2 ప్రకారం ప్రతివాది తరపున ఒక ఆర్బిట్రేటర్ను నియమించాలని ప్రతిగా అధ్యక్ష

ఆర్బిట్రేటర్ ను నియమించి అప్లికెంట్ మరియు ప్రతివాదుల మధ్య తేదీ.22-03-2006 నాటి ఒప్పందమును బట్టి ఉత్పన్నమయ్యే విభేధాలను పరిష్కరించి, చట్ట రీత్యా అవార్డును వెలువరించాలని స్కీమ్ ఫర్ అపాయింట్ మెంట్ ఆఫ్ ఆర్బిట్రేటర్స్,1996 ను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు, హైదరాబాద్ వారు రూపొందించిరి.

3. ఆర్బిట్రేషన్ అప్లికేషన్ లో అప్లికెంట్ తెలియచేసిన కేసు ఈ విధముగా నున్నది. సర్వే నెం.22(పి), బండ్లగూడ,117 మరియు 127/1, తత్తీన్నారం, రంగారెడ్డి జిల్లాలో టి హెచ్ బి వారికి స్వంతమైన 50 ఎకరాల భూమిలో గృహాసముదాయము మరియు వాణిజ్య ప్రాజెక్టును అభివృద్ధి చేయుటకు ప్రతివాది టి హెచ్ బి, టెండర్లను ఆహ్వానించిరి. అట్టి టెండర్ ప్రక్రియలో, మెస్సర్స్ ఇందు ప్రాజెక్ట్స్ లిమిటెడ్ వారు పాల్గొని, విజయవంతమైన బిడ్డర్ గా నిలిచేను. కాగా, ప్రతివాది-టిహె బి అట్టి విజేతతో తేదీ. 22.03.2006 నాడు అభివృద్ధి ఒప్పందాన్ని చేసుకొనెను.ప్రతివాది యొక్క అవగాహన మరియు సమ్మతి తో, తేదీ

22.03.2006 నాటి నిబంధనల ప్రకారం, మెస్సర్స్ ఇందు ప్రాజెక్ట్స్ లిమిటెడ్, వారు అట్టి పనిని (కాంట్రాక్టు) అప్లికెంట్ కు అప్పగించగా, అట్టి కాంట్రాక్టు ను అమలు చేయడానికి ప్రత్యేక ఉద్దేశము కొరకు నియోగించబడిన సాధనముగా రూపొందించబడెను, మరియు ప్రతివాది–టిహెచ్ బి, పవర్ పట్టాను (జిపిఎ) ను అప్లికెంట్ పేరున 26.02.2008 నాడు దానిని రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెంబర్ 23/2008 గా చేయించేను.

4. 2008 ఫిబ్రవరి 26వ తేదీ నాటి జిపిఏ నిబంధనల ప్రకారం, దరఖాస్తుదారుడు సవిస్తర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్), అభివృద్ధి నియంత్రణ నియమాలు మొదలైన వాటికి అనుగుణంగా డిజైనింగ్ మరియు ప్రణాళిక, ఫైనాన్సింగ్, మార్కెటింగ్, అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, అవసరమైన సేవలను అందించడం, మౌలిక సదుపాయాల నిర్వహణ, పరిపాలన మరియు నిర్వహణకు సంబంధించిన పనులను చేపట్టవలసి ఉంటుంది.

5. అప్లికెంట్ కధనము ప్రకారము, అభివృద్ధి ప్రణాళిక గూర్చి పూర్తి నివేదిక, కట్టడముల గూర్చిన ప్రణాళిక, ఆర్థిక నిర్మాణం మరియు మార్కెటింగ్ వ్యూహంతో కూడిన వివరణాత్మక నివేదికను అప్లికెంట్ అందించాల్సిన అవసరం ఉంది, ప్రతివాది-టిహెచ్ బి ను 30 రోజుల్లో సమీక్షించి ఆమోదించి వారి అంగీకారమును తెలియజేయాలి. ఎటువంటి సవరణలు సూచించని పక్షంలో, అప్లికెంట్ బ్యాంక్ గ్యారంటీ సమర్పించుటతో పాటు అభివృద్ధి

పనులను ప్రారంభించవలెను. భూమి వెలను వాయిదాల పద్ధతిలో చెల్లించిన తరువాత, ప్రతివాది, అప్లికెంట్ కాంట్రాక్ట్ లోని షరతుల ప్రకారము సమర్పించిన బ్యాంక్ గ్యారంటీని కొంత కాలం గడిచిన పిదప తిప్పి పంపెను.

6. ఈ ఒప్పందం ప్రకారం, ఈ ప్రాజెక్టును తేదీ. 25.08.2010 నాటికి పూర్తి చేయాల్సిఉన్నది, కానీ.ఆ తరువాత, తేదీ02.12.2009 నాటి అనుబంధ ఒప్పందం ప్రకారం, దాని వ్యవధిని 30.06.2011 వరకు పొడిగించారు.

7. తేదీ. 22.03.2006 నాటి ఒప్పందంలోని వివిధ క్లాజులను అప్లికెంట్, దరఖాస్తులో సూచించేను దానిలో కాంట్రాక్ట్ లో తెల్పిన కక్షిదారుల యొక్క విధుల గూర్చియూ, ఆదాయములో టిహెచ్ బి కి వచ్చే వాటా గూర్చియూ తెలియచేసేను.దరఖాస్తుదారు తన బాధ్యతను నిర్వర్తించేననియూ, 80% మేర ప్రాజెక్టును

పూర్తి చేసెననియూ, కానీ, ప్రతివాది-టిహెచ్ బి, క్రింది సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనందున, కాలపరిమితిని పొడిగించిననూ ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయేనని తెలిపెను.

(i) 2-15 సెంట్లు మేర భూమి తక్కువగా ఉన్న విస్తీర్ణము వలన, విల్లాలు, వాణిజ్య స్థలములోని అపార్ట్మెంట్ల పై ప్రత్యక్షంగా ప్రభావం పడుటను నివారించలేదు.

(ii) జి.ఓ.ఎం.ఎస్.నెం.526, తేదీ.31-07-2008 ప్రకారము ఆర్థికముగా వెనుకబడిన వర్గాల వారికి నిర్మించు గృహముల నమూనాలో చేయు మార్పులను స్పష్టముగా తెలియచేయుటలో విఫలమైరి. అందువలన జిహెచ్ఎంసి నుండి అనుమతులకు ఆటంకంగా మారింది.

(iii) జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా భూమిని అప్పగించడంలో ఆలస్యము జరిగెను.పట్టణారణ్యమును వేరే చోటికి తరలించుటలో ఆలస్యము జరిగెను.

(iv) అనుమతినిచ్చు అధికారులకు సమర్పించుటకు ముందు, నమూనాల ఆమోదములో ఆలస్యము జరిగెను.

(v) పట్టణారణ్యమును తొలగించుటకు అప్లికెంట్ వెచ్చించిన 58.84 లక్షల రూపాయల అధిక వ్యయమును అప్పుగా ఇచ్చుటలో విఫలమైనారు.

(vi) భూ వినియోగ మార్పులో ఆలస్యము జరిగెను.

(vii) కొదువుగా ఉన్న భూమి కొరకు ఖర్చుపెట్టిన 1.39 కోట్లను సర్దుబాటు చేయడంలో విఫలమైనారు, మరియు;

(viii) కొనుగోలుదారులకు అనుకూలంగా రిజిస్టర్డ్ అయిన క్రయ దస్తావేజులను అమలు చేయకపోవుటలో విఫలము చెందుట మొదలగున్నవి.

8. ఆర్బిట్రేషన్ దరఖాస్తులోని మిగతా అంశములు ఈ విధముగా వెల్లడించును. అభివృద్ధి ఒప్పందంలోని క్లాజ్ 17 కింద అప్లికెంట్ సంఘటనల పరంగా వైఫల్యము చెందేనని ప్రతివాది టి హెచ్ బి తేదీ.21-04-2015 నాడు జారీ చేసిన నోటీసులో పేర్కొనేను. మరియు అప్లికెంట్ ప్రతి వివాదాంశము గూర్చి స్పష్టమైన వివరణ ఇవ్వాలని అప్లికెంట్ మీద ఎందుకు చర్య తీసుకోరాదో మరియు అభివృద్ధి ఒప్పందమును ఎందుకు నిలిపి వేయరాదో, మరియు జి పిఏ ను ఎందుకు రద్దు చేయరాదో తెలుపవలెనని ఆ నోటీసును జారీ చేసిరి.అట్టి నోటీసులో పేర్కొన్న వివాదాంశముల గూర్చి వివరణను అప్లికెంట్ ఇచ్చేననియూ, కానీ అప్లికెంట్ పైన

పేర్కొన్న అంశములను ప్రతివాది టి హెచ్ బి పరిష్కరించకుండానే, తేదీ 8-06-2016 నాడు తుది షో కాజ్ నోటీసు నెం. 686/బిగూడా/ఎఇ/పిసి/2015 ను మరల మునుపటి షో కాజ్ నోటీసు తేదీ.21-04-2015 లో అవే ఆరోపణలతో జారీ చేసెను. అప్లికెంట్ అభివృద్ధి ఒప్పందం లోని క్లాజు 17.1.1(ii)(iii మరియు (v) ప్రకారము సంఘటనల రీత్యా వైఫల్యము చెందనని మరియు టి హెచ్ బి ఎందువలన అభివృద్ధి ఒప్పందమును నిలిపివేయరాదో, మరియు అపార్ట్మెంట్స్ కొరకు వాణిజ్య ప్రదేశముగా నిర్దేశించబడిన ఎ 9-233 సెంట్ల విస్తీర్ణము గల ఉపయోగించని భూమిని ఎందుకు తిరిగి తీసుకోరాదో కారణమును నోటీసు అందిన 15 రోజులలోగా తెలుపవలెననియు, అట్లు చేయుటలో విఫలమైతే చర్య తీసుకోబడునని నోటీసులో తెలిపిరి.

9. ఒప్పందం యొక్క క్లాజ్ 20.1 ప్రకారం, వివాద పరిష్కార యంత్రాంగం అంగీకరించబడిననూ, అట్టి యంత్రాంగ ము పై ఆధారపడకుండా తుది షోకాజ్ నోటీసు ను

ఒప్పందం యొక్క నిబంధనలకు వ్యతిరేకముగా జారీ చేసెను.అందువల్ల,తేదీ. 08.06.2016 నాటి షోకాజ్ నోటీసును సవాలు చేస్తూ, దరఖాస్తుదారు W. P. No. 22032/2016 ను దాఖలు చేశారు, మరియు ఈ కోర్టుతేదీ. 27.07.2016 నాటి మధ్యంతర ఉత్తర్వు ద్వారా యథాతథ స్థితిని (స్టేటస్ కొ ) ను జారీ చేసిరి..తదనంతరము ఇరువైపుల న్యాయవాదుల వాదనల ఆధారముగాను, మరియు ప్రభుత్వము వారు తేదీ.16-05-2016 నాటి *జిఓఎంఎస్ నెం.1061,* జనరల్ అడ్మినిస్ట్రేషన్ (కేబినెట్)(మంత్రివర్గము) శాఖ, ద్వారా ఒక మాత్రివర్గ ఉపసంఘమును ఏర్పరచి, వారు ప్రాజెక్టు పరంగా గల వివాదాంశములను మరియు హౌసింగ్ మండలి లోని ఇతర జాయింట్ వెంచర్ ప్రాజెక్టులను పరిష్కరించగోరుటను బట్టియు, ఈ కోర్టు తేదీ,

20.09.2016 నాటి ఉత్తర్వు ద్వారా రిట్ పిటిషన్ ను పరిష్కరిస్తూ. అట్టి కమిటీ వారికి సవిస్తరమైన మానవులను తెలుపుకొని, వివాదమును పరిష్కరించాలని యాదేచ్ఛగా

కోరుకోనవచ్చుననియూ,మరియు అట్టి కమిటీ వారు సరియైన నిర్ణయము తీసుకొనవలెననియు, మరియు ఇరువైపుల కక్షిదారులు అట్టి ఉత్తర్వు జారీ అయిన తేదీ నుండి నాలుగు వారములు యధాతధ స్థితిని (స్టేటస్ కొ) ని నిర్వహించాలని ఆదేశించేను.

10. ఈ కోర్టు ఆదేశాల మేరకు అప్లికెంట్ తన ప్రతిపాదనలకు సంబంధించి అభ్యర్ధనలు తేదీ. 26.07.2016 మరియు 23.09.2016 పంపించగా, అప్లికెంట్ తేదీ.11.11.2016 న జరిగే మంత్రి వర్గ ఉప సంఘమునకు (కేబినెట్ సబ్ కమిటీ) హాజరు కావాల్సిందిగా తెలిపిరి.దరఖాస్తుదారు యొక్క తదుపరి కేసు ఏమిటంటే, ఈ కోర్టు వారు జారీ చేసిన ఆదేశాల ప్రకారం డబ్ల్యు. పి. నెం. 22032/2016 లో విభేదాలను పరిష్కరించడానికి మరియు అభివృద్ధి చెందని చిన్న పనుల ప్రాజెక్టు పరంగా ను పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ, ప్రాజెక్టు కు సంబంధించిన నిరుపయోగమైన/అభివృద్ధి చెందని ఎ.8.008 ల భూమిని ప్రతివాదికి అప్పగించాలని తేదీ.28-02-2019 న లెటర్ డి టి.150/బి.గూడ /ఏ ఈ /పి సి/2006-1 ప్రొసీడింగ్స్ ను అప్లికెంట్ కు ప్రతివాది జారీచేసేను. ప్రతివాది లెటర్ డిటి.150/బి.గూడ /ఏ ఈ /పి సి/2006-2 తేదీ.28-02-2019 నాడు జారీ

చేసి, 41.992 ఎకరాల విస్తీర్ణము గల భూమి గూర్చిన, షరతులకు లోబడి, 'ఏక దఫా పరిష్కారము క్రింద ప్రాజెక్టును కొనసాగించుటకు ప్రభుత్వము వారు ఆమోదము తెలిపిరని పేర్కొనేను.

11. పైన పేర్కొన్న చర్యలను సవాలు చేస్తూ, ఆర్బిట్రేషన్ అండ్ కన్సిలియేషన్ యాక్ట్, 1996 లోని సెక్షన్ 9 క్రింద XXIV అదనపు చీఫ్ జడ్జి కమ్ కమర్షియల్ కోర్టు,సిటీ సివిల్ కోర్టు, హైదరాబాద్ లో సి. ఓ. పి. నెం 18 మరియు 19/2019 ను అప్లికెంట్ దాఖలు చేశారు. అట్టి పిటిషన్ లో మధ్యంతర ఉపశమనము కోరుతూ, వివాదాల పరిష్కారమును ఆర్బిట్రేషన్ ద్వారా జరగాలని మనవి చేసెను. ట్రయల్ కోర్టు వారు 11.03.2019 న వేరే మధ్యంతర ఉత్తర్వుల ద్వారా, నోటీసు జారీ చేస్తూ, 25.03.2019 వరకు మధ్యంతర నిషేధాన్ని అమలు చేయాలని , మరియు ఈ ఆదేశాలు ఎప్పటికప్పుడు పొడిగించబడి, ఈ రోజు వరకు అమలులో

ఉన్నవని పేర్కొనేను .

12. స్నేహపూర్వక పరిష్కారం కోసం చర్చలు జరపడానికి దరఖాస్తుదారు మిక్కిలి ప్రయత్నము చేసిననూ, ప్రతివాది స్పందించకుండా బలాత్కార ధోరణి ప్రదర్శించి, ఒప్పందమునకు విరుద్ధముగాను, హానికరముగానూ,ప్రవర్తించినందున, దరఖాస్తుదారు 18.03.2019 తేదీన నోటీసు జారీ చేస్తూ, క్లాజ్ 20.2 కింద ఆర్బిట్రేటర్ ను ఆహ్వానిస్తూ,ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి శ్రీ కె. సి. భానును తన తరపున ఆర్బిట్రేటర్ గా నియామకము చేయాలని ప్రతివాది తరపున ఆర్బిట్రేటర్ ను నియమించుకోవాలని, తరువాత వారిరువురు కలసి ప్రెసైడింగ్ ఆర్బిట్రేటర్ ను ఎన్నుకోవాలని తెలిపెను. ప్రతివాది తన 16.04.2019 నాటి సమాధానంలో, కక్షిదారుల మధ్య ఆర్బిట్రేటర్ ను నియమించలేమని తెలుపుతూ , దరఖాస్తుదారునికి వ్యతిరేకంగా కొన్ని ఆరోపణలు చేసి,

ప్రతివాది తరపున ఆర్బిట్రేటర్ ను  నామినేట్ చేయడంలో విఫలమయ్యెను.

13. పైన పేర్కొన్న వాస్తవాలు మరియు పరిస్థితుల దృష్ట్యా, ప్రతివాది తన తరపున ఒక ఆర్బిట్రేటర్ ను నామినేట్ చేయడంలో విఫలమైనందున, దరఖాస్తుదారు తేదీ. 22.03.2016 నాటి అభివృద్ధి ఒప్పందంలోని క్లాజ్ 20.2 ప్రకారం ప్రతివాది తరపున ఆర్బిట్రేటర్ ను నామినేట్ చేయడానికి ప్రస్తుత దరఖాస్తును దాఖలు చేసెను.

14. తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ బోర్డు కార్యదర్శి (సెక్రెటరీ), ప్రతివాది తరపున కౌంటర్ అఫిడవిట్ ను దాఖలు చేసెను.

15. మెస్సర్స్ ఇందు ప్రాజెక్ట్స్ లిమిటెడ్ వారు మెస్సర్స్ ఇందు ఎంబసీ కన్సార్టియం లో ప్రధాన కన్సార్టియం సభ్యుడగా ఉన్నారని, అట్టి ఎంబసీ ప్రశ్నార్ధకముగా నిలిచిన ప్రాజెక్ట్ ను అభివృద్ధి చేయు కంపెనీ అని కౌంటర్ అఫిడవిట్ లో పేర్కొన్నారు.కొందరు

రుణదాతలు/బ్యాంకులు రుణగ్రస్తులు మరియు దివాలాకోరు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 (సంక్షిప్తంగా జాతీయ ఐబిసి') రూల్ 4 ఇన్ సాల్వెన్సీ బ్యాంక్రప్టసీ ( అప్లికేషన్ తు అండ్ జుడికెటింగ్ ఆధారిటీ) రూల్స్ 2016, లోని రూల్ 4 లో అన్వయించి, నేషనల్ కంపెనీ లవ్ (ట్రిబ్యునల్) హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ లో సి పి (ఐబి) నెంబర్ 373/7/హెచ్ డి బి /2018 దాఖలు చేయగా, రుణదాతలు దాఖలు చేసినత్తి అప్లికేషన్ ను తేదీ.25-02-2019 నాటి ఉత్తర్వు తో స్వీకరించిరి. మరియు కార్పొరేట్ ఇన్ సాల్వెన్సీ రిసల్యూషన్ ప్రాసెస్ (సి ఐ ఆర్ పి ) ను ఆరంభించి, తేదీ.05-03-2019 నాడు , ఇంటీరియమ్ రిసల్యూషన్ ప్రొఫెషనల్ (ఐ ఆర్ పి) ని నియమించగా, ఇంటీరియమ్ రిసల్యూషన్ ప్రొఫెషనల్ వారు, అభివృద్ధి కంపెనీ కార్యకలాపముల యజమాన్యము వారు అనగా, మెస్సర్స్ ఇందు ప్రాజెక్ట్స్ లిమిటెడ్ వారిని స్థానభ్రంశము చేసిరి. అందువల్ల, జాయింట్ వెంచర్ ప్రాజెక్ట్ ను డెవలపర్ కంపెనీ తాత్కాలిక నిషేధము క్రింద ఉన్నప్పుడు, ఏదైనా ఆర్బిట్రేషన్ దరఖాస్తు, ఏదైనా ఉంటే, ఐఆర్పి ద్వారానే

దాఖలు చేయబడవలెను. అందువలన, ప్రతివాది తరపున ఆర్బిట్రేటర్ నియామకము గూర్చి వేసిన ప్రస్తుత అప్లికేషన్ సమర్ధనీయము కాదు.

16. మెస్సర్స్ ఇందు ప్రాజెక్ట్స్ లిమిటెడ్, ప్రతివాది మధ్య 22.03.2016 నాటి ఒప్పందం ప్రకారం, దరఖాస్తుదారు ప్రత్యేక ఉద్దేశము కొరకు వాహనాన్ని, ప్రాజెక్ట్ ప్రయోజనం కోసం ఈ కన్సార్టియం ఏర్పాటు చేసింది, మరియు పవర్ ఆఫ్ అటార్నీ 26.02.2008 న సంతకం చేయబడింది. అట్టి అభివృద్ధి ఒప్పందం ప్రకారం, అభివృద్ధి కంపెనీ అనగా, దరఖాస్తుదారు పవర్ ఆఫ్ అటార్నీ సంతకము చేసిన తేదీ నుండి 30 నెలల వ్యవధిలో ప్రాజెక్టును పూర్తి చేయాలి, అనగా, దరఖాస్తుదారు 25.08.2010 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలి, ఒప్పందం లోని క్లాజులు 17 ప్రకారం, అభివృద్ధి ఒప్పందం యొక్క నిబంధనలను ఉల్లంఘించినట్లయితే, ప్రతివాది ఒప్పందాన్ని రద్దు చేయడానికి, పవర్ ఒఫ్ అటార్నీ

అధికారాన్ని తిప్పివేయుటకు హక్కు కలదు..దరఖాస్తుదారు నిర్ణీత తేదీ అనగా 25.08.2010 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయెను.అయితే, దరఖాస్తుదారు అభ్యర్థన మేరకు, కొన్ని షరతులకు లోబడి, మరియు ప్రాజెక్టును పూర్తి చేయడానికి గడువును 30.06.2011 వరకు పొడిగించారు. మరియు అనుబంధ ఒప్పందమును తేదీ.02-12-2009 నాడు చేసుకొనిరి.ప్రతివాది కేసు , ఈ అనుబంధ ఒప్పందంలో, దరఖాస్తుదారు, పొడిగించిన సమయంలోగా ప్రాజెక్టును పూర్తి చేయడానికి అంగీకరించెను.మరియు మరలా గడువు పొడిగింపు కోసం కోరనని, మరియు అనుబంధ ఒప్పందంలోని క్లాజ్ నం. 4 కింద, జాప్యానికి ప్రతివాది వైపు నుండి ఎటువంటి కారణము లేదని,దరఖాస్తుదారు తప్పు లేదని స్పష్టంగా ఒప్పుకొనవలెనని ప్రతివాది పేర్కొనెను. అట్టి షరతును బట్టి, ఇప్పుడు దరఖాస్తుదారు జరిగిన ఆలస్యమునకు ప్రతివాది కారణమని ఆరోపణ చేయలేడు.

17. పొడిగించిన గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయారని, దరఖాస్తుదారు 5.10.2012 మరియు 19.11.2012 తేదీల నాటి లేఖల ద్వారా దరఖాస్తుదారు మరోసారి గడువును పొడిగించాలని కోరినారు.ఆ సమయానికి, విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్ మెంట్ శాఖ వారు ప్రతివాది యొక్క జాయింట్ వెంచర్ ప్రాజెక్టులపై గల ఆరోపణల గూర్చి విచారణ ప్రారంభించిరి.మరియు సీబీఐ కూడా ప్రాజెక్టు గూర్చి దర్యాప్తు ప్రారంభించింది. వారి దర్యాప్తులో భాగంగా ఆదాయానికి మించి ఉన్న ఆస్తులు/డబ్బు వ్యవహార కేసులలో ప్రతివాది 12-12-2012 తేదీ నాడు సమావేశం ఏర్పాటు చేసిరి.దరఖాస్తుదారు చేసిన అభ్యర్థనను ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయించెను. తదనుగుణంగా, 04.01.2013 లేఖ ద్వారా, దరఖాస్తుదారు యొక్క అభ్యర్థనను ప్రభుత్వానికి నివేదించబడెను.అయిననూ, దరఖాస్తుదారు కాంట్రాక్టు ప్రకారము ప్రాజెక్టును పూర్తి చేయడంలోను మరియు తన బాధ్యతలను నిర్వర్తించడంలోను విఫలము

చెందిననూ,రెండవసారి గడువు మరలా పొడిగించమని కోరినందుననూ, మరియు ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్, మరియు సిబిఐ దర్యాప్తు పూర్తికానందుననూ,కొనుగోలుదారులకు అనుకూలంగా ఇకపై ఎలాంటి రిజిస్ట్రేషన్ చేయరాదని ప్రతివాది నిర్ణయించెను.మరియు రిజిస్ట్రేషన్స్ నిలిపివేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లందరికీ తేదీ 07.02.2012 నాడు సర్క్యులర్ నెం. 100/ఏ ఇ/పి సి /2010 ను ప్రతివాది జారీ చేయగా, అనేక మంది కొనుగోలుదారులు రిట్ పిటిషన్ నెం. 34550 మరియు 38372 /2012, 11590, 13059, 13212 మరియు 13014 of 2014 మరియు 14271 మరియు 14072/ 2014 ను దాఖలు చేసిరి.మొదట ఈ కోర్టు వారు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసి, ఆ ప్లాట్లను కొనుగోలుదారుల పేరు మీద రిజిస్టర్ చేయాలని ప్రతివాదిని ఆదేశించెను.ఆ తరువాత, వెకేట్(ఖాళీ) పిటిషన్లను దాఖలు చేసి, దరఖాస్తుదారు యొక్క వైఫల్యాలను, ఈ కోర్టు తేదీ. 29.12.2014 నాడు ఉత్తర్వును, జారీ చేసి ప్రతివాది మరియు దరఖాస్తుదారు ఈ విషయమై రాజీకి వచ్చి కొనుగోరుదార్లు వారి

తప్పు లేకపోయినా ఈ కష్టము కల్గించ్చినందున, దానిని  నివారించగల పరిష్కారమును చూపవలెననియూ, అదే  సమయములో హౌసింగ్ బోర్డ్ యొక్క ప్రయోజనమును కాపాడవలెనని ఆదేశించేను.

తదనుగుణంగా, పరస్పర చర్చలు జరిగినప్పుడు, రిజిస్ట్రేషన్లను తిరిగి ప్రారంభించడానికి, అప్లికెంట్ సంతృప్తి చెందాల్సిన షరతులను అనుసరించాలని మరియు ప్రభుత్వ ఆమోదం ప్రకారమే, రిజిస్ట్రేషన్లు జరుగునని ప్రతివాది తెలియపర్చేను.కానీ,ప్రతివాది నిర్దేశించిన షరతులను పాటించడానికి దరఖాస్తుదారు ముందుకు రాకపోగా, మరియు కొంత రాయితీని ఇవ్వాలని కోరెను, దానికి ప్రతివాది అంగీకరించలేదు, మరియు అదే విషయన్ని ప్రభుత్వానికి నివేదించేను.వాస్తవాలను నివేదికను బట్టి,ఈ కోర్టు వారు 29.12.2014 నాటి ఉత్తర్వును జారీ చేసి, హౌసింగ్ బోర్డ్ వారు పంపించిన ప్రతిపాదనల గూర్చి, ప్రభుత్వము మూడు వారాల వ్యవధిలోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించిరి, మరియు ప్రతివాది ప్రతిపాదనలను పంపెను.

18. ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలు పెండింగ్లో ఉన్నప్పటికీ, దరఖాస్తుదారు

చేసిన తప్పిదాల గూర్చి ప్రతివాది చర్యలు తీసుకోనవచ్చును.ఒప్పందంలోని 17.1 క్లాజుల కింద, దరఖాస్తుదారు తప్పిదములు చేసినందున, తేదీ. 08.06.2016 నాడు ప్రతివాది షోకాజ్ నోటీసు జారీ చేసి, దరఖాస్తుదారుని యొక్క తప్పిదములను తెలియచేసి,మరియు అభివృద్ధి ఒప్పందాన్ని ప్రతివాది ఎందుకు రద్దు చేయకూడదో, పవర్ ఆఫ్ అటార్నీని ఎందుకు త్రిప్పి వేయకూడదో, మరియు ఎ.9.233 విస్తీర్ణము గల నిరుపయోగమైన భూమిని ఎందుకు తిరిగి ప్రారంభించకూడదో కారణమును దరఖాస్తుదారుని అడిగెను. దానికి దరఖాస్తుదారు తేదీ. 30.06.2016న తన జవాబును సమర్పించెను, మరియు అది పరిశీలనలో ఉన్నప్పుడు, డబ్ల్యు. పి. నెం. 22032/2016 ను దరఖాస్తుదారు దాఖలు చేసెను, మరియు ఈ కోర్టు ముందుగా మధ్యంతర ఉత్తర్వుగా యధాతధ స్థితి ఆదేశాలను జారీ చేసెను.

19. తెలంగాణ ప్రభుత్వం 16.05.2016 తేదీన జి. ఓ. ఎం.ఎస్ 1061, జనరల్

అడ్మినిస్ట్రేషన్ (క్యాబినెట్) విభాగము తేదీ.16-05-2016 న జారీ చేసి హౌసింగ్ బోర్డు ప్రాజెక్టు అంశాలు మరియు వివాదాంశమైన ఈ ప్రొజెక్టు గూర్చి కూడా సిఫారసు చేయుటకు, గడువు పొడిగించుటకు మంత్రివర్గ ఉపసంఘమును నియమించెను. ఈ విషయాన్ని ఈ కోర్టు దృష్టికి తీసుకువచ్చినప్పుడు, మరియు దరఖాస్తుదారు కూడా అట్టి మంత్రివర్గ ఉపసంఘము వారికి మన్వి చేసుకొనే అవకాశము కొరకు తేదీ.26-07-2016 నటి లేఖ ద్వారా ప్రభుత్వము వారిని అభ్యర్థించినట్లుగా ఈ కోర్టు వారికి తెలుపగా, ఈ కోర్టు డబ్ల్యూ.పి.నెం.22032/2016 లో తేదీ.20-09-2016 నాడు ఉత్తర్వులు జారీ చేస్తూ, దరఖాస్తుదారు స్వేచ్ఛగా విపులమైన అభ్యర్ధనలను సమర్పించాలని, ప్రతివాది 4 వారాల పాటు యధాతధ స్థితిని నిర్వహించాలని ఆదేశాలిచ్చిరి.

20. అట్టి మంత్రివర్గ] ఉపసంఘము సిఫారసు చేయగా దానిని ప్రభుత్వము వారు

లెటర్.నెం.758/హెచ్ బి & ఓపి.ఏ 1/2019-1, తేదీ 07-02-2019 ద్వారా ఆమోదించిరి.

దీనికి అనుగుణంగా, ప్రతివాది దరఖాస్తుదారునికి రెండు లేఖలను పంపించెను.తేదీ. 28-02-2019 నాటి Lr.No.150/B. Guda/AE/PC/2006-2 లో 'ఏక దఫా పరిష్కార పథకము' కింద , కొన్ని షరతులకు లోబడి ఎ 41.992 విస్తీర్ణము వరకు ప్రాజెక్టును ముందుకు నడిపించుటకు ప్రభుత్వము ఆమోదము తెలిపినదని దరఖాస్తుదారునికి సమాచారమిచ్చెను. మరియు, శేషించిన ఎ. 8.008 విస్తీర్ణము గల, భూమి విషయమై పవర్ పట్టాను త్రిప్పివేయుటకును, అట్టి భూమిని తిరిగి పొందుటకు ప్రభుత్వము వారు నిర్ణయించిరని దరఖాస్తుదారుకు తెలియజేసెను.అట్టి ఎ.8.008 విస్తీర్ణము గల, భూమిని తిరిగి పొందుటకు తేదీ.28.02.2019 న Lr.No.150/B.guda/AE/PC/2006-1 ప్రతివాది జారీచేసేను.దీని ప్రకారంగా, వార్తాపత్రికల్లో బహిరంగ నోటీసును తేదీ.03.03.2019 న ప్రచురించిరి.ఈ లేఖలకు వ్యతిరేకంగా, దరఖాస్తుదారు సి. ఓ. పి. నెం. 18 మరియు 19

/2019 ను దాఖలు చేశారు, ట్రయల్ కోర్టు వారు యథాతథ స్థితిని మంజూరు చేసిరి.

21. ప్రాజెక్టును తిరిగి పొందడానికి , అనుబంధ ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి, మరియు రిజిస్ట్రేషన్లను తిరిగి ప్రారంభించడానికి మంత్రివర్గ ఉప సంఘము వారు సిఫారసు చేసిన షరతులను పాటించడానికి దరఖాస్తుదారు అంగీకరించలేదనియు, పై పెచ్చు అట్టి ప్రోసీడింగ్స్ ను సవాలు చేసెననియూ తెలియచేసెను. దరఖాస్తుదారు ఒప్పందంలోని క్లాజ్ 17.1 కింద, తప్పిదమునకు పాల్పడినందున, మంత్రివర్గ ఉపసంఘము వారు సిఫారసు చేసిన షరతులను కూడా పాటించనందున, ఆర్బిట్రేషన్ క్లాజు గూర్చి కోరుకొనే హక్కు లేదని తెల్పిరి.ఆర్బిట్రేషన్ క్లాజు గూర్చి అభ్యర్థిస్తూ, దరఖాస్తుదారు తేదీ.18.03.2019 న జారీ చేసిన నోటీసుకు, ప్రతివాది తేదీ.16.04.2019 న సమాధానం ఇస్తూ దరఖాస్థుదారు అభ్యర్ధనను నిరాకరించేను.అందువల్ల, ఆర్బిట్రేషన్ దరఖాస్తు ఎటువంటి యోగ్యత లేదనియూ,

తదనుగుణంగా అట్టి దానిని కొట్టివేయవలసినదిగా పేర్కొనిరి.

22. దరఖాస్తుదారు తరపు న్యాయవాది ఆర్బిట్రేషన్ దరఖాస్తులో తెలిపిన అంశములను తిరిగి పునరుద్ఘాటిస్తూ, ఇంకనూ, ఈ విధముగా మనవి చేసెను. మెస్సర్స్ ఇందు ప్రాజెక్ట్స్ లిమిటెడ్ వేలము పాటలో విజేత అనియూ, ప్రతివాదితో తేదీ.22.03.2006 న ఒక ఒప్పందాన్ని కుదుర్చుకొందనియూ, ప్రొజెక్టు నిర్వహణకు అప్లికెంట్ ను ప్రత్యేక ఉద్దేశ సాధనముగా నియమించిరనియూ , అట్టి ఉద్దేశము కొరకు ప్రతివాది తేదీ. 26.02.2008 న దరఖాస్తూదారు పేరున ఒక జిపిఎ ను వ్రాయించి ఇచ్చేననియు చెప్పుటలో ఎటువంటి వివాదము లేదు. అందువల్ల, దరఖాస్తుదారు మరియు ప్రతివాది మధ్య రహస్య కాంట్రాక్టు లేదని చెప్పజాలము.ప్రతివాది 22.03.2006 నాటి ఒప్పందం ప్రకారం తన బాధ్యతలనునిర్వర్తించడంలో విఫలమైనందున, దరఖాస్తుదారు ప్రాజెక్టు కు ఇచ్చిన

సమయం లోపల పూర్తి చేయలేకపోయెను, కాబట్టి ప్రతివాది చేసిన తప్పులకు, దరఖాస్తుదారుని బాధ్యునిగా చేసి, అపరాధ రుసుమును విధించరాదు. ఒప్పందం మూలముగానే వివాదం తలెత్తినందున, చర్చల ద్వారా దానిని పరిష్కరించలేకపోయినందున, దరఖాస్తుదారు ఆర్బిట్రేషన్ క్లాజు కొరకు విన్నవించుతూ తేదీ. 18.03.2019 న నోటీసు జారీ చేసెను. ప్రతివాది తన తరపున ఆర్బిట్రేటర్ ను నియమించనందున, దరఖాస్తుదారు ప్రస్తుత దరఖాస్తును దాఖలు చేయవలసి వచ్చెను.

23. ఒప్పందం ప్రకారం, తేదీ. 25.08.2010 నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాల్సి ఉందని, ఆ గడువును తేదీ. 30.06.2011 వరకు పొడిగించిరనియూ, ఈ విషయములో అనుబంధ ఒప్పందాన్ని అమలు పర్చబడేనని దరఖాస్తుదారు తరపు న్యాయవాది తెలిపెను.పైన పేర్కొన్న ప్రతివాది చేసిన తప్పిదముల గూర్చి సూచించుచూ, న్యాయవాది ఈ విధముగా

మనవి చేసెను; అట్టి తప్పిదముల కారణంగా, దరఖాస్తుదారు పొడిగించిన గడువు కాలంలోను, ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయేనని, చర్చల ద్వారా వివాదాంశమును పరిష్కరించాలని ప్రయత్నిస్తున్నప్పటికీ, ప్రతివాది సమస్యను పరిష్కరించడానికి మొగ్గు చూపకపోగా, మరోవైపు కాంట్రాక్టును నిలిపివేయుటకు బలవంతపు చర్యలను జరిగించెను.అందువల్ల, కాంట్రాక్టు పరముగా ఉత్పన్నమయ్యే వివాదాలను పరిష్కరించుటకు , ప్రస్తుత ఆర్బిట్రేషన్ దరఖాస్తును దాఖలు చేయబడెను.ఇట్టి వాదనలతో, దరఖాస్తుదారు తరపు విద్యావంతుడైన న్యాయవాది, ప్రతివాది తరపున ఒక ఆర్బిట్రేటర్ ను నియామకం చేయాలని కోరెను.

24. మరోవైపు, అడ్వకేట్ జనరలు కార్యాలయానికి అనుబంధంగా ఉన్న ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది ఆ దరఖాస్తు యొక్క సమర్ధత గూర్చి ముందుగానే అభ్యంతరం వ్యక్తం

చేసెను.అతడు తన వాదనలో మెస్సర్స్ ఇందు ఎంబసీ కన్సార్టియం లోని ప్రధాన సభ్యత్వము గల మెస్సర్స్ ఇందు ప్రాజెక్ట్స్ లిమిటెడ్ తో ప్రతివాది ఒప్పందం చేసుకొని, నేటి దరఖాస్తుదారు ప్రాజెక్ట్ నిర్వహణ చేయుటకు ప్రత్యేక ఉద్దేశ సాధనముగా నియమించెను.మెస్సర్స్ ఇందు ప్రాజెక్ట్ లిమిటెడ్ వారికి రుణదాతలు కార్పొరేట్ ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రక్రియను (సిఐఆర్పి) ను ప్రారంభించగా,మరియు ఎన్. సి. ఎల్. టి. అట్టి దానిని స్వీకరించుచూ, ఆ విషయమై ఒక మధ్యంతర పరిష్కారము చేయు నిపుణుని నియామకము చేయగా, డెవలపర్ కంపెనీ అనగా, మెస్సర్స్ ఇందు ప్రాజెక్ట్ లిమిటెడ్ వారి కార్యకలాపముల నిర్వహణను ఇంటిరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్ ( మధ్యంతర పరిష్కారము చేయు నిపుణుడు) చేపట్టెను.అందువల్ల, జాయింట్ వెంచర్ ప్రాజెక్ట్ యొక్క డెవలపర్ తాత్కాలిక నిషేధములో నుండగా, ఒకవేళ మధ్యవర్తిత్వము కోసం ఏదైనా దరఖాస్తు దాఖలు చేయాల్సి వస్తే, దానిని మధ్యంతర తీర్మానం ప్రొఫెషనల్ మాత్రమే దాఖలు చేయాల్సి ఉంటుంది.

అంతేగానీ, డెవలపర్/కార్పొరేట్ రుణగ్రస్తుల అనుబంధ సంస్థ అయిన దరఖాస్తుదారు దాఖలు

చేయరాదు.

అందువల్ల, మధ్యవర్తిత్వము దరఖాస్తు సమర్ధనీయము కాదని వాదించెను.

25. న్యాయవాది తన వాదనను కొనసాగిస్తూ, మెస్సర్స్ ఇందు ప్రాజెక్ట్స్ లిమిటెడ్ మధ్య ఒప్పందం కుదిరిందని, కానీ, ప్రతివాది దరఖాస్తుదారుడితో ఒప్పందం కుదుర్చుకోలేదని, మధ్యవర్తిత్వము నిబంధన 22.03.2006 తేదీన మెస్సర్స్ ఇందు ప్రాజెక్ట్స్ లిమిటెడ్ వారితో కుదుర్చుకున్న ఒప్పందంలో ఉందని, కాబట్టి దరఖాస్తుదారుడు అట్టి మధ్యవర్తిత్వము నిబంధన గూర్చి వేడుకొనలేడని ఆయన సమర్పించారు.

26. ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది ఈ విధముగా మనవి చేసెను: క్లాజు 17.1.1 (vi) మరియు (vii) నిబంధన ప్రకారం ఎగవేత సంఘటనలు జరిగినందున డెవలపర్ కంపెనీ రుణదాతలు డెవలపర్ కంపెనీ వారు హామీగా పెట్టిన అస్థిపై చేపట్టు చర్యను అమలు చేయుటకు, లిక్విడేషన్ ను అమలుచేయుచున్నారని సూచించేను.ప్రస్తుత సందర్భంలో,

ఇప్పటికే పేర్కొన్నట్లుగా, డెవలపర్ కంపెనీ యొక్క రుణదాతలు కార్పొరేట్ ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రక్రియను అవలంబిస్తూ, ఇంటీరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్ ను కూడా ఎన్ సి ఎల్ టి వారు నియమించెను. డెవలపర్ కంపెనీకి వ్యతిరేకముగా అట్టి చర్యలను జరుగుటను బట్టి క్లాజు 17.1.1 (vi) మరియు (vii) కింద తప్పిదము జరిగినట్లు నిర్ణయించబడును. అటువంటి తప్పిదమును మధ్యవర్తి పరిష్కరించలేరని, మరియు క్లాజ్ 17.1.3 ప్రకారం, ప్రతివాది వెంటనే ఒప్పందాన్ని రద్దు చేయడానికి అర్హుడు అని ఆయన పేర్కొన్నారు.

27. విద్యావంతుడైన న్యాయవాది ఇంకనూ ఈ విధముగా తెలిపెను. డెవలప్ మెంట్ అగ్రిమెంట్ లోని క్లాజ్ 17.1.1 లోని ఉప-క్లాజ్ (viii) ప్రకారం, డెవలపర్ కంపెనీ ఒకవేళ తన పని వలన లేక విడిచిపెట్టిన పని వలన జరిగే ఫలితమును బట్టి, ప్రభుత్వ అధికారి, డెవలపర్ కంపెనీ యొక్క ఏదేని ఆస్తులను గానీ, లేదా డెవలపర్ కంపెనీ యొక్క స్వంత షేర్లను గానీ

విడిచిపెట్టుట, జప్తు చేయుట, స్వాధీనపరుచుకొనుట, జాతీయము చేయుట లేక విధిగా వాటిని పొందవచ్చును. అట్టి చర్యలు తప్పిదము జరిగినదని నిర్ధారించును మరియు క్లాజు 17.1.3 క్రింద ప్రతివాది ఒప్పందమును వెంటనే నిలిపివేయవచ్చును. ప్రస్తుత కేసులో, ఎంఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ డబ్బు హవాలా నిరోధక చట్టము( ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్టు) 2002 ప్రకారము చేసిన పరిశోధన ఆధారముగా, తేదీ. 03.01.2018 నాడు జారీ చేసిన ప్రొవిజనల్ అటాచ్ మెంట్ ఉత్తర్వు నెం. 01/2018 ద్వారా, ప్రాజెక్టులోని ఉపయోగించని భూమిని నేర భరితమైన ఆదాయముగాను, డబ్బు హవాలా నేరములో చిక్కుబడి యున్నందుననూ జప్తు చేసిరని న్యాయవాది పేర్కొనేను.దాని దృష్ట్యా, ఒప్పందములోని క్లాజ్ 17.1.3 ప్రకారం ప్రతివాది కాంట్రాక్టును రద్దు చేయడానికి అర్హుడు.

28. న్యాయవాది తన వాదనకు కొనసాగింపుగా, పైన తెలిపిన క్లాజ్ 17.1 (vi), (vii) మరియు (viii) కింద దరఖాస్తుదారు చేసిన తప్పిదముల సంఘటనలు, ఆర్బిట్రేషన్ ద్వారా పరిష్కరించగల సమస్యలు కావని, అందువల్ల, తేదీ 22.03.2006 నాటి ఒప్పందంలోని క్లాజ్ 20.2 కింద దరఖాస్తుదారు ఆర్బిట్రేషన్ క్లాజు కొరకు వేడుకొనుటకు అనుమతించబడడని తెలిపెను.

29. ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది తెలిపినదేమనగా, ప్రతివాది ఇచ్చిన సమయానికి దరఖాస్తుదారు ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయారని, ఆ తరువాత, దరఖాస్తుదారు అభ్యర్థన మేరకు, తేదీ. 30.06.2011 వరకు గడువును పొడిగించిరని, మరియు అనుబంధ ఒప్పందం జరిగిందని, అట్టి పేర్కొన్న ఒప్పందం లోని క్లాజ్ 4 ప్రకారం, ఆలస్యానికి ప్రతివాది వైపు నుండి ఎటువంటి తప్పు లేదని దరఖాస్తుదారు స్పష్టంగా

అంగీకరించారు.ఆ విధముగా, అంగీకరించిన తరువాత, దరఖాస్తుదారు పొడిగించిన తేదీలో కూడా ప్రాజెక్టును పూర్తి చేయనందున, ఆ తప్పును ప్రతివాదికి ఆరోపించలేదనియూ, అందువల్ల మధ్యవర్తిత్వము నిబంధనను దరఖాస్తుదారు కోరుటకు వీలులేదని న్యాయవాది వివరించెను.

30. ప్రభుత్వ న్యాయవాది తన వివరణలో ఇట్లు పేర్కొనేను. ప్రతివాది యొక్క జాయింట్ వెంచర్ ప్రాజెక్టులను పరిశీలించడానికి, మరియు వివాదములో నున్న ప్రాజెక్ట్ విషయమై కూడా ప్రభుత్వం వారు ఒక క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిందని, అట్టి క్యాబినెట్ సబ్ కమిటీ వారు దరఖాస్తుదారునికి ఒక అవకాశమిస్తూ, డబ్ల్యు. పి. నెం. 22032/2016 లోని ఈ కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారము,వివాదమును పరిష్కరించుటకు, ప్రాజెక్ట్

ను కొనసాగించుటకు 'ఏక దఫా పద్ధతి' లో గడువును కొన్ని షరతులకు లోబడి పొడిగించాలని సిఫారసు చేసెను, దానిని ప్రభుత్వం వారు ఆమోదించెను.దరఖాస్తుదారుడు సదరు కేబినెట్ సబ్ కమిటీ అధికార పరిధి వారికి మనవి చేయగా, ప్రభుత్వము వారిచే కేబినెట్ సబ్ కమిటీ వారి సిఫారసులు ఆమోదించబడిననూ, మధ్యవర్తిత్వ నిబంధనను గూర్చి వేడుకొనజాలదని, దాని ఖచ్చితత్వాన్నిగూర్చి లేదా ఇతర అంశాలను నిర్ణయించే స్థితిలో మధ్యవర్తిత్వము ఉండదు.కాబట్టి అట్టి నివేదికలతో, ప్రత్యేక ప్రభుత్వం న్యాయవాది దరఖాస్తును కొట్టివేయాలని కోరుకొనెను.

*31.* పైన పేర్కొన్న వాదనలకు సమాధానంగా, దరఖాస్తుదారు తరపు విద్యావంతుడైన న్యాయవాది సిపి (ఐబి) మరియు జాతీయ లా శాసనము హైదరాబాద్ బెంచ్ ముందు రుణదాత సంస్థలు ప్రారంభించిన చర్యలలో, శాసనము 25.02.2019 న దాఖలు చేసిన పిటిషన్ను స్వీకరించి, తాత్కాలిక రిజల్యూషన్ ప్రొఫెషనల్ను నియమిస్తూ కొన్ని

ఆదేశాలు జారీ చేసిందని సమర్పించారు.అందువల్ల, మెస్సర్స్ ఇందు ప్రాజెక్ట్స్ లిమిటెడ్-కార్పొరేట్ రుణగ్రహీత మధ్యవర్తిత్వము సంస్థ అయిన దరఖాస్తుదారు దాఖలు చేసిన దరఖాస్తును నిర్వహించలేమరియుి చెప్పలేము.ఈ వాదనకు మద్దతుగా, తెలివైన విద్యావంతుడైన న్యాయవాది ఈ కోర్టు యొక్క తెలివైన సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై ఆధారపడ్డారు.

32. దరఖాస్తుదారు తరపు విద్యావంతుడైన న్యాయవాది ఈ విధముగా తెల్పెను. ప్రతివాది టి హెచ్ బి సమ్మతితో తేదీ.0711-2006 నాటి లేఖ ద్వారా దరఖాస్తును మెసర్స్ ఇందు ప్రాజెక్ట్స్ లిమిటెడ్ వారు నియమించారు. మరియు 26.02.2008 తేదీన దరఖాస్తుదారునికి అనుకూలంగా జిపిఎను అమలు చేశారని మరియు ప్రతివాది దరఖాస్తుదారుతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుచున్ననూ, తేదీ. 21.04.2015 మరియు 08.06.2016 తేదీలలో షోకాజ్ నోటీసుకు దరఖాస్తుదారు సంజాయిషీ ఇచ్చేను. మరియు

దరఖాస్తుదారు 08.06.2016 నాటి షోకాజ్ నోటీసుకు వ్యతిరేకంగా డబ్ల్యు. పి.నెం. 22032/2016 ను కూడా దాఖలు చేసెను. దరఖాస్తుదారు వివాదము పరిష్కారము కొరకు ప్రతివాది తో చర్చలు జరిపి క్యాబినెట్ సబ్ కమిటీకి వినతి పత్రము సమర్పించెను. చర్చల తర్వాత కూడా దరఖాస్తుదారు లేవనెత్తిన వివాదములు పరిష్కారము కానందున, మరియు బలవంతపు చర్యలతో నిలుపుదల చేసినందుననూ, ఒప్పందంలో మధ్యవర్తిత్వము నిబంధనను ఉన్నందుననూ, దరఖాస్తుదారు పైన పేర్కొన్న వాస్తవాలు మరియు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, తేదీ. 22.03.2006 కు సంబంధించి వివాద పరిష్కారం కోసం మధ్యవర్తిత్వము నిబంధనను అభ్యర్థించడానికి అర్హత కలిగి ఉన్నారని ఆయన సమర్పించారు.ఈ సమర్పణకు మద్దతుగా, దరఖాస్తుదారు తరపు విద్యావంతుడైన న్యాయవాది, పైన సూచించిన ఈ కోర్టు లోని ఏకసభ్య ధర్మాసనము వారిచ్చిన తీర్పు పై ఆధారపడెను.

33. న్యాయవాది గారు వాదన కొనసాగించుచూ, ఒడంబడిక క్రింద గల విధులను ప్రతివాది. నిర్వర్తించకపోవుట వలన జరిగిన తప్పిదముల వలన, అప్లికెంట్ ప్రాజెక్టును గడువు లోపల పూర్తి చేయలేకపోయెను.

1. 2019 ఎస్.సి.సి. ఆన్ లైన్ టిఎస్ 1658 ప్రతివాది తను చేసిన తప్పిదములనే ప్రయోజనముగా తీసుకొని, ఆర్బిట్రేషన్ దరఖాస్తుదారు క్లాజును కోరుకో కూడదని తెలిపెను.

34. క్లాజు 17.1.1.(viii) క్రింద, జర్గిన తప్పిదము గూర్చి న్యాయవాది ఈ విధంగా పేర్కొనెను. ప్రభుత్వ అధికారి హక్కు నుండి విడిపించిననూ, జప్తు చేసిననూ, స్వాధీన పర్చుకొనిననూ, జాతీయము చేసిననూ, తప్పనిసరిగా డెవలపర్ కంపెనీ ఆస్తులను స్వాధీనము చేసికొనననూ, అట్టి సంఘటనతో, ప్రతివాది క్లాజు 17.1.3. క్రింద ఒడంబడికను రద్దు చేయవచ్చును. దరఖాస్తు దారు తరపు న్యాయవాది ఈ విధముగా వాదించెను.

ప్రొసీడింగ్స్ పూర్తి అయిన తరువాత, చివరి ఫలితముగా డెవలపర్ కంపెనియొక్క ఆస్తుల జప్తు, స్వాధీనము వగైరా జరిగినప్పుడు మాత్రమే, అట్టి తప్పిదముల ఘటనలు వెలుగులోకి వచ్చును. ప్రస్తుత కేసులోని ఆస్తుల జప్తు తాత్కాలిక జప్తు మాత్రమే ట్రయల్ పూర్తి కాలేదనియు ఇంకనూ వివాదములు పరిష్కారము కాలేదని తెల్పెను. అందువలన అట్టి ఆరోపణలు క్లాజు 17.1.1. (viii) క్రింద తప్పిదము సంఘటనలుగా చూపించబడవు.

*35.* న్యాయవాది తన వాదనను కొనసాగిస్తూ ఈ విధముగా తెలిపెను. కాంట్రాక్టు అవార్డు గూర్చి అనగా మోసము జరిగినదనే ఆరోపణలు గూర్చి ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్ట రేట్ మరియు సిబిఐ వారు జరిపిన విచారణలు కక్షిదారుల మధ్య జరిగిన ఆర్బిట్రేషన్ ఒప్పంద ఫలితమును కొట్టివేయలేవు. మరియు ఆర్బిట్రేషన్ క్లాజును తప్పించ నక్కర లేదనియూ, ఒప్పందము ద్వారా ఆర్బిట్రేషన్ ను సూచించవలెననని పేర్కొనెను. ఇట్టి తన వాదనకు

ఆసరాగా, న్యాయవాది గారు 'అమిత్, లాల్ చంద్ షా వర్సెస్ రిషబ్ ఎంటర్ ప్రైజెస్ కేసులో, సర్వోన్నత న్యాయస్థానము వారి తీర్పుపై ఆధారపడెను. న్యాయవాది 'స్విస్ టైమింగ్ లిమిటెడ్' వర్సెస్ కామరియు ***వెల్త్ గేమ్స్ 2010 ఆర్గనైజింగ్ కమిటీ 'కేసులోని సర్వోన్నత*** న్యాయస్థానము వారి తీర్పుపై ఆధారపడి ఈ విధముగా తెలిపిరి వంచన, అవినీతి, ***కుట్రలకు సంబంధించి ఒప్పందానికి ఇరు పక్షాలలో గల కొంతమంది సభ్యులకు వ్యతిరేకముగా క్రిమినల్ కేసులను నమోదు చేయుటకు గల కారణాలను వివాదాలను ఆర్బిట్రేషనుకు సూచించడానికి పూర్తిగా ప్రతి బంధకము కాలేవు.***

2 (2018) 15 ఎస్సిసి 678

36. పైన తెల్పిన వాస్తవాలు, పరిస్థితుల దృష్ట్యా, దరఖాస్తుదారు తరపు న్యాయవాది తన వాదనను కొనసాగిస్తూ, ఒప్పందము గూర్చియే కక్షిదారులలో, వివాదాలు నెలకొనేననియూ, ఒప్పందములోనే ఆర్బిట్రేషన్ క్లాజు ఉన్నందుననూ, ప్రతివాది తరపున ఒక ఆర్బిట్రేటర్ ను ఈ కోర్టు వారు నియమించాలని, ఎందుకంటే ప్రతివాది తన తరపున ఆర్బిట్రేటర్ నియమాకాము చేసికొనుటకు నిరాకరించెనని, పేర్కొనె.. న్యాయవాది గారు ఇంకనూ ఇట్లు వేడుకోనెను చట్టములోని విభాగము 16 క్రింద, ప్రతివాది తన వాదనలన్నియూ, ఆర్బిట్రల్ ట్రిబ్యూనల్ సమక్షములో తెలుపవలెనని, అట్టి ట్రిబ్యూనల్ దానిని చట్ట రీత్యా తీర్మానించునని వేడుకొనెను. న్యాయవాది గారు తేది.22-03-2006 నాటి ఒప్పందము ద్వారా ఏర్పడిన వివాదాలను ఆర్బిట్రేషనుకు సూచించవలెనని తన అభ్యర్ధనలను తెలియజేసెను.

37. కేసులోని వాస్తవాలు, పరిస్థితులు దృష్ట్యా, న్యాయవాది గారి వాదనల దృష్ట్యా, నేను పరిగణించవలసిన వివాదాంశములు ఏవనగా:-

1. అప్లికెంట్ డెవలప్ మెంట్ ఒప్పందమునకు సంతకము చేసిన వారు కానందున, తేది.22-03-2006 నాటి డెవలప్ మెంట్ ఒప్పందము మూలముగా ఏర్పడిన వివాదమును పరిష్కరించుటకు ఒప్పందములోని ఆర్బిట్రేషన్ క్లాజు గూర్చి కోరుకొనుటకు అర్హుడా?

2. ఇన్ సోల్ వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్ , 2016 లోని విభాగము 7 క్రింద మరియు నిబంధన 4 క్రింద (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటీ) రూల్స్, 2016 క్రింద కొర్పోరేట్ డెట్టరుకు వ్యతిరేకాముగా ఎన్.సి.ఎల్.టి. సమక్షములో ప్రొసీడింగ్స్ జరుగుచుండా గానూ మరియు ట్రిబ్యూనల్ వారు తాత్కాలిక పరిష్కార ప్రొఫెషనల్ ను నియామకము చేసినందుననూ, ప్రొజెక్ట్ పనులను జరుపుటకు కార్పొరేట్ డేట్టర్ వారిచే నియమించబడిన అప్లికెంట్, చట్టములోని, విభాగము 11(5) మరియు (6) క్రింద ఆర్బిట్రేషన్ క్లాజును కోరుకొనుటకును, మరియు ఆర్బిట్రేషన్ అప్లికేషన్ ను ఈ కోర్టులో నిర్వహించుటకును ఆటంక పరచబడునా ?

[3] (2014) 6 ఎస్సిసి 677

3. తేది.22-03-2006 నాటి ఒప్పదంలోని క్లాజు 17.1.1. లోని సబ్ క్లాజులు (vi), (vii) మరియు (viii) క్రింద ప్రతివాది పేర్కొనిన తప్పిదముల సంఘటనలను ఆర్బిట్రేషనుకు సూచించ వచ్చునా?

కాంట్రాక్టు గూర్చి అవార్డు చేయు ప్రక్రియలో క్రిమినల్ కేసు నమోదు చేసి, మోసము జరిగినదని ఆరోపించుట అనునవి, ఒప్పందము ద్వారా ఏర్పడిన వివాదాలను ఆర్బిట్రేషనుకు సూచించుటలో అడ్డంకిగా ఆర్బిట్రేషనుకు నిలుచునా?

4. మంత్రి మండలి ఉప సంఘము పరిధిలో అప్లికెంట్ గడువు పొడిగింపు కొరకు వేడుకొనగా, ప్రభుత్వము వారు అట్టి ఉపసంఘము యొక్క సిఫారసులను ఆమోధించి, కొన్ని షరతులకు లోబడి 'ఏక దఫా పరిష్కారము'గా గడువును పొడిగించెను కాగా, అప్లికెంట్ తిరిగి ప్రభుత్వము వారి తీర్మానమును విభేధించి, తేది.22-03-2006 నాటి ఒప్పందములోని ఆర్బిట్రేషన్ క్లాజును కోరుకోనవచ్చునా? .

5. అప్లికెంట్ ఎటువంటి ఉపశమనముకు అర్హత కలిగియూన్నాడు?

38. **వాదాంశము సంఖ్య.1వివాదము** కాని అంశములు ఇవే: ప్రతివాది- టిహెచ్బి , గృహ వసతి మరియు కమర్షియల్ ప్రాజెక్ట్ విస్తరణను చెప్పబడిన భూమిలో చేయుటకు జారీ చేసిన టెండర్ ప్రకటనలో మెసర్స్ ఇందు ప్రాజెక్ట్స్ లిమిటెడ్ వారు టెండర్ విజేతగా నిలిచెను. అట్టి సంస్థతో తేది.22-03-2006 నాడు ప్రతివాది విస్తరణ ఒప్పందం చేసికోనెను. మరియు అప్లికెంట్ ను ప్రాజెక్ట్ ను నిర్వహించుటకు నియమించి, అప్లికెంట్ పేరున పవర్ పట్టాను తేది.26-02-2008 నాడు వ్రాయించి ప్రాజెక్ట్ ను నిర్వహించుటకు పవర్ పట్టాను. రిజిష్టర్ పట్టా నెం.23/2008గా నమోదు చెసెను . అట్టి జి.పి.ఏ.లో క్లాజులు 'బి' మరియు 'సి' ఈ క్రింది విధముగా చెప్పబడినవి:

"బి" ఇందు ప్రాజెక్ట్స్ లిమిటెడ్, వారి లేఖ తేది: 19-10-2006 ద్వారా, స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్.పి.వి), ఇందు ఈస్ట్రన్ ప్రొజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి పై ప్రాజెక్ట్ నిర్వహణ నిమిత్తము తేది.22-03-2006 నాటి విస్తరణ ఒప్పందము అప్పగింతను ఎపిహెచ్బి వారు జరిపించాలని కోరిరి. అందుకు ఎపిహెచ్బి వారు లేఖ సంఖ్య: 150/బి గూడ/ఎఇ/ పిసి/05 తేది: 07-

11-2006 ద్వారా ఆమోదమును తెల్పిరి.

ఎ.పి.హెచ్బి ఇందు ఈస్ట్రన్ ప్రొవిన్స్ ప్రొజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి ఆవశ్యక అధికారమును, అధిపత్యమును మంజూరు చేస్తూ, ఇతరత్రా, ఒప్పందములోని షరతుల ప్రకారము ఫలవంతు గానూ, త్వరితము గాను పథకమును నిర్వహించుటకు దానిని " డేవలపర్ కంపెనీ'గా సూచించెను.

ఈ పరిస్థితులలో, దరఖాస్తుదారు మరియు ప్రతివాది- హౌసింగ్ బోర్డ్ మధ్య రహస్య

ఒప్పందము లేదని తీర్మానించతగాదు. తేది: 22-03-2006 నాటి ప్రథమ

ఒప్పందములోని క్లాజు 20-02 , ప్రకారము ఆర్బిట్రేషన్ ఆచరణలో ఉన్నది, అదే విషయము

వెలికి తీసి, ఈ క్రింద సౌలభ్యము కొరకు పొందుపర్చేను.

"20.2. **ఆర్బిట్రేషన్**

" ఒప్పందము మూలముగా, విబేధాము ఏర్పడినప్పుడు, అది, పరిష్కారము కానప్పుడు పైన తెల్పిన సెక్షన్ 20.01 ప్రకారము, ఇరు వర్గాల వారు, ఎదురు వర్గము వారికి లిఖిత నోటీసు (ఆర్బిట్రేషన్ నోటీసు) ను ఇచ్చి, ఆర్బిట్రేషన్ కు లోబడి ఆర్బిట్రేషన్ మరియు కన్ సిలియేషన్ యాక్ట్, 1996 ప్రకారం అట్టి విబేధమును పూర్తి పరిష్కారము కొరకు సూచించుటకు హక్కు కలిగి ఉన్నారు."

39. పైన తెల్పిన క్లాజు ప్రకారము, ఈ ఒప్పందము వలన, లేక ఈ ఒప్పందముకు

సంబంధించి, విబేధాము ఏర్పడినప్పుడు, చర్చల ద్వారా అవి పరిష్కారము కానప్పుడు, ఒప్పందములోని ఇరు వర్గాల వారు, ముందుగా నోటీసు ఇచ్చి, విబేధమును ఆర్బిట్రేషన్ కు సూచించుటకు హక్కు కలిగి వున్నారు. అప్లికెంట్ కంపెనీ, ఒప్పందమునకు సంతకముదారుడు కాకపోయిననీ, ఒప్పందము రీత్యా, ప్రాజెక్ట్ ను నిర్వహించుటకు నియమించబడెను. అట్టి ఒప్పందములో విబేధాములు ఏర్పడినందుననూ, అట్టి విబేధాములు చర్చల ద్వారా పరిష్కారము కానందునూనూ, అట్టి దరఖాస్తుదారు కంపెనీ ఆర్బిట్రేషన్ నోటీసును జారీ చెసెను. మరియు ప్రతివాది ఆర్బిట్రేషన్ కు సమ్మతించనందున ప్రస్తుత దరఖాస్తు దాఖలు చేయబడెను.

40. దరఖాస్తు దారు డెవలప్ మెంట్ అగ్రిమెంట్ కు సంతకముదారుడు కానందున, డేవలప్ మెంట్ అగ్రిమెంట్లో ఆర్బిట్రేషన్ క్లాజు కొరకు వేడుకొన తగదని ప్రతివాది అభ్యంతరము తెలిపెను. ఇట్టి వివాదాంశమును పరిష్కరించుట కొరకు ఇటువంటి వాస్తవ –

పరిస్థితులు గల "క్లోరో కంట్రోల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వర్సెస్ సెవెన్ ట్రెంట్ వాటర్ ప్యూరిఫికేషన్ ఐఎన్.సి. కేసులో సర్వోన్నత న్యాయస్థానము వారు ఏర్పర్చిన న్యాయ సూత్రమును పరిగణించుట అవసరము, పైన ఊటకించిన కేసులో, వివిధ ఒప్పంధములు మిశ్రమ లావా దేవీలాతో కూడినవి, అంతర్జాతీయ ఆర్బిట్రేషనుకు సంబంధించిన విభేధమును కలిగినట్టిది. దానిలో ఒప్పందమునకు సంతకము దారుడు కానీ వ్యక్తి లేక మూడవ వ్యక్తి, ప్రధమ ఒప్పందముకు సంబంధించిన విబేధామును ఆర్బిట్రేషన్ కు సూచించెను. సంతకము దారుడు లేక సంతకము దారుడు కానత్తి కక్షిదారుల మధ్య ఏర్పడిన విబేధామును కోర్టువారు ఆర్బిట్రేషనుకు సూచించవచ్చును. అయితే, కక్షిదారుల మధ్య గల అన్ని అనుబంధ ఒప్పంధములు ప్రధమ ఒప్పంధమునకు సంబంధము కలిగి యుండవలెను. ఆ తీర్పులోని సంబంధిత భాగము ఈ క్రింది చూపబడెను:

71. ఆర్బిట్రేషన్ ఒప్పందము పరిధి దానిలోని కక్షిదారులు ఎవరైతే ఒప్పందము చేసికొనిరో లేక అట్టి ఒప్పందము క్రింద లేక అట్టి ఒప్పందం రీత్యా హక్కును కోరుచున్నారో వారికి మాత్రమే వర్తించునప్పటికీ, ఇంగ్లిష్ లా ప్రకారము కోర్టులు ( కంపెనీ సముదాయ సిద్ధాంతము) "గ్రూపు ఆఫ్ కంపెనీస్ డాక్ట్రిటిన్ ను పాటించెను. అంతర్జాతీయముగా ఈ సిద్ధాంతము విస్తరించెను. దానిలో కంపెనీల సముదాయములో నున్న ఒక కంపెనీ ఆర్బిట్రేషన్ ఒడంబడిక చేసినపుడు సంతకము దారుడు కానీ వ్యక్తిని, లేక సోదర లేక తల్లి, తండ్రి కంపెనీగా ఒకవేళ కక్షిదారులు స్వీకరించి, ఒప్పందములో సంతకము చేసిన వారితో

పాటు సంతకము చేయని వారిని కూడా బాధ్యులు చేసే పరస్పర ఉద్దేశము వారి కుంటే, ఆ పరిస్థితులు సంతకము దారులు, సంతకము దారులు కానీ వారిని కూడా బాధ్యులుగా చేసే పరిస్థితులు ఒనగూడును. ట్రిబ్యునల్ పరిధిలో, ఆర్బిట్రేషన్ అగ్రిమెంట్ లో కక్షిదారుడు సంతకము దారుడు కాని కాంట్రాక్టును " సమర్ధించునపుడు, అనేక ఆర్బిట్రేషన్స్ లో ఈ సిద్ధాంతమును పాటించిరి. (రస్సెల్ ఆన్ ఆర్బిట్రేషన్ (23 ఇడిఎన్)

72. ఈ సూత్రము సంతకము చేయని వ్యక్తి కూడా ఆర్బిట్రేషనుకు బద్దునిగా ఉండగలడని తెలియజేయసినది. అయితే, అట్టి లావాదేవీలు కంపెనీల సముదాయముతో జరగవలెను. మరియు సంతకము చేసిన, సంతకము చేయని కక్షిదారులను బాధ్యులుగా చేయాలని కక్షిదారులకు స్పష్టమైన ఉద్దేశము ఉండాలి. మరో మాటల్లో చెప్పాలంటే, కక్షిదారుల ఉద్దేశము' దీనిలో చాలా విశేషమైన లక్షణమై ఉండును. సంతకము దారులు అలాగే సంతకము దారులు కాని కక్షిదారులను కూడా ఆర్బిట్రేషన్ పరిధిలోనికి చేర్చాలంటే, అట్టి ముఖ్య లక్షణము స్థిర పర్చబడాలి.

లావాదేవీలు మిశ్రమ స్వభావముగా ఉండవలెను మదర్ అగ్రిమెంట్ ను ఆచరించుట, చేర్చబడిన లేక అనుబంధ ఒప్పందాలను, నిర్వహించుట సహాయము లేకుండా శక్యము కాదు. ఉమ్మడి ఉద్దేశమును మరియు ఏకముగా వివేధమును పరిష్కారమును పొందుటకు ఆసరా లేకుండా శక్యము కాదు. అట్టి పార్టీల మిశ్రమ సూచనలు న్యాయమును జరిగించగలవా అని కూడా కోర్టు వారు పరిశీలించవలెను. ఒక్కసారి ఈ సాధన పూర్తిగాబడి, కోర్టు వారు రూఢిగా సమాధానములు చెప్పినపుడు, సంతకముచేయని కక్షిదారులు కూడా పైన చూపిన చర్చలోని మినహాయింపును పొందేదరు. ఇక.

కోర్టు వారు అట్టి అభ్యర్ధనలకు మిక్కిలి జాగ్రత్తగా పరిశీలించవలెను. మరియు కాంట్రాక్టులోని భాషను, కక్షిదారుల ఉద్దేశమును ఖరారుగా సూచించవలెను. మిశ్రమ లావా దేవీలు మరియు బహుళ ఒప్పందములు జరిగే కేసులో సంతకము చేయని కక్షిదారులు ఆర్బిట్రేషనుకు సూచించుటకు చేయు అభ్యర్ధనలను ఆమోదించుటకు, అట్టి సూత్రము వీలు కల్పించును. ఒడంబడికలు ఫలితార్థమైనవిగా, ముఖ్య లేక తల్లి ఒడంబడికను అనుసరించే స్వభావమైనవిగా ఉన్నప్పుడు చివరి తెల్పిన ఒప్పందములో ఆర్బిట్రేషన్ ఒప్పందము గూర్చి పేర్కొనినచో అట్టి ఒప్పందములు సహజము గానే మిళితమైనవి గానూ, ఒకదానిపై ఒకటి, ఆధారపడునవి గానూ ఉన్నందున మిశ్రితా నెరవేర్పు జరిగి, కక్షిదారుల యొక్క పరస్పర బాధ్యతల నుండి విడిపించును. సంతకములు చేసిన మరియు సంతకములు చేయని కక్షిదారులు ఆర్బిట్రేషనుకు, సూచించాలనే వారి ఉద్ధేశమునకు ఇది ఒక సూచికగా ఉపయోగపడును. " మిశ్రట నెరవేర్పు సూత్రమును గ్రహించలా౦టే, ముఖ్య మరియు చేర్చబడిన ఒప్పందములను కలిపి చదవవలెను మరొక వైపు కక్షిదారుల యొక్క స్పష్టమైన అభిప్రాయమును, మరియు అనుసరించవచ్చు పరిస్థితులను తెలుసుకొనవలెను.

4 (2013) 1 ఎస్.సి.సి.641ఒకవైపు ఒప్పందాలు మరియు పక్షాల యొక్క స్పష్టమైన ఉద్దేశం మరియు మరొక వైపు అనుబంధ పరిస్థితులు.

41. అమీత్ ***లాల్చంద్ షా వర్సెస్ రిషాబ్ ఎంటర్ప్రైజెస్ (2*** సూప్రా) కేసులో,

సర్వోన్నత న్యాయస్థానము వారు డోమెస్టిక్ ఆర్బిట్రేషన్ అంశములను పరిగణించి మరియు ముందు తెలిపిన క్లోరో కంట్రోల్స్ కేసు (సుప్రా)లో సర్వోన్నత న్యాయస్థానము వారే వెలువరించిన తీర్పుపై ఆధారపడి ఈ క్రింది *విధముగా* తీర్మానించిరి.

"25............. ఈ కేసులో అనేక మంది (సోలార్ ప్రాజెక్ట్ , దొంగిరి) సింగిల్ కమర్షియల్ ప్రాజెక్ట్ లో పాల్గొని అనేక ఒప్పందములు/కాంట్రాక్స్ ను నిర్వహించిరి. అట్టి కేసులో, కక్షిదారులందరూ, ముఖ్య ఒప్పందము, అనగా, ఎక్విప్ మెంట్ లీజ్ అగ్రి మెంట్ (14-3-2012) లోని ఆర్బిట్రేషన్ క్లాజు క్రిందకు వచ్చెదరు."

42. 'మహానగర్ నిగమ్ లిమిటెడ్, వర్సెస్ కెనరా బేంక్" కేసులో ***సర్వోన్నత న్యాయస్థానము వారిచ్చిన మరియొక తీర్పులో, డోమస్టిక్ ఆర్బిట్రేషనుకు*** సంబంధించిన విబేధమును పరిగణించి, 'కంపెనీల సముదాయము' సిద్ధాంతము ప్రాతిపదికగా సంతకము చేయని వ్యక్తి కూడా ఆర్బిట్రేషన్ ఒప్పందమునకు బద్దుడై యుండునని, ఎప్పుడైతే కక్షిదారుల ప్రవర్తన, సంతకము చేసిన వారు మరియు సంతకము చేయని వారు కూడా

బద్ధులైయుండునని స్పష్టమైన రుజువును కనపర్చినచో, అప్పుడు సాధ్యపడునని తీర్మనించెను. సర్వోన్నత న్యాయస్థానము వారు మరియు ఈ విధముగా, తీర్మానించిరి సంతకము చేయని సంఘ సభ్యుడు కాంట్రాక్టు అవసరమైన వ్యక్తిగా సంఘ సభ్యులు తృప్తి చెంది, వారి యొక్క అభిప్రాయమును సూచించినప్పడు, కోర్టులు, ట్రిబ్యునల్స్ ఈ సిద్ధాంతమును సంతకము చేయని సభ్యుని పట్ల అవలంభించవచ్చును. సర్వోన్నత న్యాయస్థానము వారు ఈ విషయమును వివరించుచూ, సంఘములోని ఒక కంపెనీ, సంతమకము చేయని వ్యక్తిని స్వీకరించినచో, లేక సోదరి లేక తల్లి, తండ్రి, వ్యక్తి మధ్య అనుబంధ ఒప్పందము జరిగినపుడు సభ్యులందరి పరస్పర ఉద్దేశము ప్రకారము సంతకము చేసిని వారిని, సంతకము చేయని వారిని సంఘములో స్వీకరించెదరని, వాస్తవముగా పరిస్థితులు స్థిర పర్చినపుడు ఈ సిద్ధాంతము ప్రవేశ పెట్ట బడునని వెల్లడించిరి.

[5] 2019 (10) స్కేల్ 619

43. ఈ కోర్టు యొక్క ఏక సభ్య ***ధర్మసనము వారు ' టెక్ ప్రో సిస్టమ్స్ లిమిటెడ్*** వర్సెస్ తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కంపెనీ లిమిటెడ్ (1 సూప్రా)లో ఇచ్చిన తీర్పులోని వాస్తవ పరిస్థితులు పరిగణించగా, కంపెనీల సహవాసి, ప్రతివాది కొర్పోరేషన్ తో కొన్ని పనులను నిర్వహించుటకు కార్పొరేషన్ తో కొన్ని పనులను నిర్వహించుటకు ఒప్పందము చేసికొనెనని వెల్లడైనది. ఒక కంపెనీ యొక్క సహవాసి ఒప్పందములోని ఆర్బిట్రేషన్ క్లాజును వివాద పరిష్కారము నిమిత్తము కోరుకొనెను. దానికి ఆర్బిట్రేషన్ అగ్రిమెంట్ లో గల కక్షిదారులే ఆర్బిట్రేషన్ క్లాజును కోరుకొనవలెనని, సంతకము చేయని వారు ఆర్బిటేషన్ క్లాజు గూర్చి కొరకూడదని ప్రతివాది అభ్యంతరము తెలిపెను. ఏక సభ్య ధార్మాసనము వారు అట్టి అభ్యంతరమును ఆమోదించలేదు మరియు సర్వోన్నత న్యాయస్థానము వారి పైన చూపిన తీర్పులపై ఆధారపడి, ఈ విధముగా తీర్మానించిరి సహవర్తి యొక్క ఒప్పందము మరియు దానిలోని ఆర్బిట్రేషన్ క్లాజు కూడా సహ సభ్యులను బద్దులుగా చేయును. సహవాసములోని

నాయక సభ్యులు మాత్రమే ఆర్బిట్రేషన్ ఒప్పందమును వేరే పార్టీతో చేసికొన్ననూ, సహ సభ్యులందరూ ఆర్బిట్రేషన్ ఒప్పందమునకు, ఆర్బిట్రేషన్ ఇచ్చిన అవార్డుకు బద్ధులై ఉండవలెనని అట్టి కాంట్రాక్టులో నిశ్చయముగా తెలుపవలెను.

44. ప్రస్తుత కేసులోని వాస్తవాలు, పరిస్థితుల దృష్ట్యా, మరియు ఏక సభ్య ధర్మసనము వారు సర్వోన్నత న్యాయస్థానము వారిచ్చిన తీర్పుల దృష్ట్యా, అప్లికెంట్, కాంట్రాక్టు సంబంధించిన వ్యక్తి కాదని మరియు డెవలప్ మెంట్ ఒప్పందములో సంతకము దారుడు కాదనియు, అందువలన ఆర్బిట్రేషన్ క్లాజును కోరకూడదని ప్రతివాది వ్యక్తపర్చిన అభ్యంతరమును కొట్టివేసిరి. మరియు అట్టి వివాదాంశమును అప్లికెంట్ కు అనుకూలముగా తిర్మనించిరి.

45. **వివాదాంశము సంఖ్య:–** 2 రెండవ అంశముగా, దరఖాస్తు దారు వేసిన

ఆర్బిటేషన్ అప్లికేషన్ సరియైనదేనా అని ప్రతివాది తరపు న్యాయవాది అభ్యంతరము

తెలిపెను.

ఏలననగా, ఫీనాన్షియల్ క్రెడిటర్ ఐఎన్ఎస్ సోల్ వెన్సీ ప్రొసీడింగ్స్ ను నడుపగా, ట్రిబ్యునల్ వారు తాత్కాలిక పరిష్కార అధికారిని (ఇంటీరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్) నియమకాము చేసెను. ఆర్బిట్రేషన్ అప్లికేషన్ ఏదైనా దాఖలు చేయాలంటే అట్టి ప్రొఫెషన్ల్ మాత్రమే దాఖలు చేయాలని తెలిపెను.

46. మొట్ట మొదటిగా, దరఖాస్తుదారుకు వ్యతిరేకముగా ఐబిసి క్రింద ప్రొసీడింగ్స్ ను నడపలేదు. రెండవదిగా, తేది.25-02-2019 నాడు ఎన్ సి ఎల్ టి వారి ఉత్తర్వు: సిపి (ఐబి) సంఖ్య.372/7/హెచ్డిబి /2018, కార్పొరేట్ ఇన్ సోల్ వెన్సీ రిజల్యూషన్ (ప్రొసెస్ కొరకు ఈ క్రింది ఉత్తర్వును జారీ చేసిరి.

"16. తీర్మానించే అధికారి ఈ ఉత్తర్వును జారీ చేసిన రోజు నుండి కార్పోరేట్ ఇన్ సోల్ వెన్సీ రిజల్యూషన్ ప్రక్రియ మొదలు పెట్టి, 180 రోజులలోగా పూర్తి చేయవలెను. మరియు నేను తాత్కాలిక నిషేధామును ప్రకటించుచున్నాను. అది ఈ ఉత్తర్వు జారీ చేసిన తేదీ నుండి కార్పోరేట్ ఇన్ సోల్ వెన్సీ రిజల్యూషన్ ప్రక్రియ, 1 మరియు బి కోడ్, 2016 లోని విభాగము 14లో సూచించిన ఉద్దేశములు పూర్తి చేయువరకు అమలులో ఉండును. ఈ క్రింది

వాటినాన్నిటి నిషేదించుచూ ఉత్తర్వు జారీ చేయుచున్నాను.

a) కార్పొరేట్ డెట్టర్ కు వ్యతిరేకముగా ప్రొసీడింగ్స్ ను కొనసాగించుట, తీర్పులను, డిక్రీని లేక ఉత్తర్వులను అవి ఏ కోర్టు వారి పైననూ, ట్రిబ్యునల్, ఆర్బిట్రేషన్ పేనల్ లేక ఏ అధికారి పైనా, వాటి అమలు నిషేధముగా నుండును.

b) కార్పొరేట్ డెట్టర్ ఏదేని ఆస్తులను, చట్ట రీత్యా హక్కులను లేక ప్రయోజనాలను బదిలీ చేయుట, ఆటంక పర్చుట, అన్యాక్రాంతము చేయుట, నిషేధము.

c) ఆస్తి పరంగా కార్పొరేట్ డెట్టర్ ఏర్పర్చిన భద్రతా ప్రయోజనమును అమలు పర్చుట తిరిగి పొందుట, లేక ముగించివేయుట, ప్రతి బంధము చేయుట మొదలగు చర్యలు మరియు సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002): క్రింద చర్యలు నిషేధము.

d) కార్పొరేట్ డెట్టర్ ఆధీన, స్వాధీనములోనున్న ఏదేని ఆస్తిని యజమాని లేక కౌలు కిచ్చిన వారు తిరిగి స్వాధీన పర్చుకొనుట నిధెశము.

కార్పొరేట్ డెట్టర్ కు వ్యతిరేకముగా కోర్టులో దావా వేయుట, ప్రొసీడింగ్స్ ను కొనసాగించుట,

ఏదేని కోర్టు ఇచ్చిన తీర్పు, డిక్రీ లేక ఉత్తర్వు, ట్రిబ్యునల్ ఆర్బిట్రేషన్ పేనల్ వారి లేక అధికారిక

ఉత్తర్వులను అమలు చేయుట నిషేధమని పై ఉత్తర్వులో ఎన్.సి.ఎల్.టి వారు వివరించిరి.

47. ఎన్.సి.ఎల్.టి. వారిపై ఉత్తర్వు కార్పొరేట్ డెట్టర్ గానీ వారి సహకారాల గానీ

మూడవ వ్యక్తికి వ్యతిరేకముగా వారి వివాదమును పరిష్కరించు కొనులు కొరకు వేసే ఆర్బిట్రేషన్ ప్రొసీడింగ్స్ ను అడ్డు కొనలేవు. పైగా, ప్రస్తుత కేసులో ఎన్.సి.ఎల్.టి వారి ఉత్తర్వు అప్లికెంట్ –కంపెనీకి వర్తించదు. ఎందుకనగా అది స్వతంత్ర ఉనికి కల్గిన కార్పొరేట్ సంస్థ.

48. అశోక్ బి. జీవ్రాజ్ ***కా, డైరెక్టర్ ఆఫ్ అలోక్ ఇన్ఫ్రక్చర్ లిమిటెడ్. వర్సెస్ ఆక్సీస్ బంక్ లిటెడ్*** ' కేసులోని తీర్మానము నివేదించిన దేమనగా, కంపెనీ దారు మరియు కంపెనీ సహాయదారుకు వ్యతిరేకముగా వేరు వేరు కార్పొరేట్ ఇన్ సోల్ వెన్సీ రిజల్యూషన్ ప్రాసెసెస్ జరుగపబడినవి తెలిపిరి. సహాయ దారు కంపెనీ అనగా, అప్పిలెంట్ ఈ విధముగా వాదించెను. కంపెనీ దారు విషయంలో ఐబిసిలోని విభాగము 31 క్రింద కార్పొరేట్ ఇన్ సోల్ వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ను నిర్ణాయిస్తే తప్ప, సహాయదారు కంపెనీకి వ్యతిరేకముగా ఇంసోల్ వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ను కొనసాగించారాదు. ట్రిబ్యునల్ అట్టి వాదనను అంగీకరించలేదు. ఇంకనూ, ఈ *విధముగా తిర్మనించెను. "2.... అయిననూ, అట్టి అభ్యర్ధనని*

*ఆమోదించలేము. ఎందుకనగా, వేరుగా, కార్పొరేట్ సోలో వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ను మరి యొక కార్పొరేట్ డేట్టర్ కు వ్యతిరేకముగా జరిపించిరి. అట్టిది 'అలోక్* ***ఇన్*** *ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కు వ్యతిరేకముగా జరిపించిన కార్పొరేట్ ఇన్ సోల్ వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ కు భిన్నమైనది. అలోక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కు అప్పిలెంట్ నిర్దేశకుడు."* దీనిలో రిట్ పిటిషనర్ ప్రత్యేక కార్పొరేట్ సంస్థయు, స్వత్రంత్ర అస్తిత్వము గల మెస్సర్స్ ఇందు ప్రాజెక్ట్ లిమిటెడ్ కు సహాయ దారుడు కాబట్టి, కంపెనీ దారుడు మెస్సర్స్ ఇందు ప్రాజెక్ట్ లిమిటెడ్ కు వ్యతిరేకముగా జరిపిన ప్రొసీడింగ్స్ అప్లికెంట్ కు వర్తించవు. వేరే విధముగా చెప్పాలంటే, ఐఎన్ఎస్ సోల్ వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ను జరుపుట మరియు ఇంటీరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్ నియమకాముక్ అనునవి, తేది. 22-03-2006 నాటి డెవలప్ మెంట్ అగ్రిమెంట్ లోని ఆర్బిట్రేషన్ క్లాజును, మరియు అట్టి ఒప్పందము ద్వారా ఏర్పడిన వివాదామును పరిష్కరించుకొనుటకు అప్లికెంట్ కోరుకొంకుండా, మరియు చట్టములోని విభాగము 11 క్రింద

ఆర్బిట్రేషన్ చేయకుండా ప్రతిఘటించ జాలవు.

6 2019 ఎస్సీసీ ఆన్లైన్ ఎన్సీఎల్ఏటీ 526

49. 'టెక్ ప్రో సిస్టమ్స్ లిమిటెడ్, వర్సెస్ తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కంపెనీ లిమిటెడ్ (1 సూప్రా, కేసులో ఈ కోర్టు లోని ఏక సభ్య ధర్మసనము వారిచ్చిన తీర్పు పై ఆధారపడి, అప్లికెంట్ తరపు న్యాయవాది ఈ విధముగా పేర్కొనెను. కార్పొరేట్ డెట్టర్ కు వ్యతిరేకముగా, ఎన్ సిఎల్.టి సమక్షములో ప్రొసీడింగ్స్ జరిగినవనియూ, ట్రిబ్యునల్ వారు ఇంటి రీమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్ ను నియమించెననియూ, అట్టి ప్రొపెషనల్,ల క్రెడిటర్స్ కమిటీ వారి సమ్మతి పోందుకుండా, ఆర్బిట్రేషన్ ప్రొసీడింగ్స్ ను జరుపుటకు కార్పొరేట్ డెట్టర్ కు అధికార మిచ్చెను. ఈ పరిస్థితులలో ఐబిసిలోని విభాగము 28 క్రింద క్రెడిటర్స్ కమిటీ యొక్క ఆమోదము అవసరమనియు, అట్టి ఆమోదము లేనందున ఆర్బిట్రేషన్ అప్లికేషన్ చెల్లదని, ప్రతివాది అభ్యంతరము తెలిపినట్లుగా వెల్లడైనది. ఏక సభ్య ధర్మసనము వారు

కేసులోని వాస్తవ పరిస్థితులను మరియు ఐ బిసిలోని విభాగము 28ని పరిగణించి, ఎన్ సి ఎల్ టి వారి ప్రొసీడింగ్స్ అప్లికెంట్ ఆర్బిట్రేషన్ క్లాజును కోరుకొనకుండా అడ్డగించలేవని తీర్మానించిరి. ఆ ఉత్తర్వులోని సంబంధిత భాగము ఈ క్రింద చూపబడినది.

"26. అప్లికెంట్ కు వ్యతిరేకముగా సాగిన ఎన్ సీ ఎల్ టి వారి ప్రొసీడింగ్స్ ఆర్బిట్రేషన్ క్లాజును కొరకుండా అడ్డగించునో, మరియు ఆర్బిట్రేషన్ అప్లికేషన్ వేయ తగినదేనా? అను విషయాలను పరిగణించవలెను.

27. కేడిటర్స్ కమిటీ వారి ఆమోదము పొందకుండా ఐ ఆర్ పి, ఈ అప్లికేషన్ ను దాఖలు చేయుటకు అప్లికెంట్ కు అధికారమిచ్చెను, కాబట్టి ఈ అప్లికేషన్ సరియైనది గాదని ప్రతివాది ఈ వాదించెను.

28. అయిననూ, కెడిటర్స్ కమిటీ వారి ఆమోదముతో నిమిత్తము లేకుండా కోర్టులో సూట్ ను గాని, అప్లికేషన్ ను గాని దాఖలు చేయవచ్చని అప్లికెంట్ వాదించెను. ఐ బి సి లోని సెక్షన్ 28ను గూర్చి చెప్పుచూ, అట్టి నిబంధనలో తెల్పిన కొన్ని చర్యలు జరుపుటకు క్రెడిటర్స్ కమిటీ వారి ఆమోదము అవశ్యకమైననూ, ఆర్బిట్రేషన్ అప్లికేషన్ దాఖలు చేయుటకు అట్టి నిబంధనలో తెల్పిన ఆమోదము అవసరము లేదని అప్లికెంట్ వాదించెను.

29. **కోడ్ లోని 28వ విభాగము తెలుపున** దేమనగా:
ఇక చట్టములోని 11వ విభాగము క్రింద ఆర్బిట్రేషన్ అప్లికేషన్ దాఖలు చేయుటకు వేరొక వ్యక్తికి ఐ ఆర్ పి అధికార మిచ్చుటకు క్రెడిటర్స్ కమిటీ ఆమోదము అవసరమని పొందుట పైన్ ఆచూపిన సెక్షన్ లో వ్రాయబడలేదు. చట్టములోని 11వ విభాగము క్రింద ఆర్బిట్రేషన్ అప్లికేషన్ దాఖలు చేయుటకు వేరొక వ్యక్తికి ఐ ఆర్ పి అధికార మిచ్చుటకు కేడిటర్స్ కమిటీ

ఆమోదము పొందుట అవసరమని పైన చూపిన సెక్షన్ లో వ్రాయబడలేదు. అట్టి సెక్షన్ ను చదివినప్పుడు అది విదితమగును రిజల్యూషన్ ప్రొఫెషనల్ అతని విధులైన " రిజల్యూషన్' కొర్కొ అప్లికెంట్ ను నియోగించనందున ఐ బి సి లోని క్లాజు 28(1) (హెచ్) వర్తించదు. చట్టములోని విభాగము 11 క్రింద ఆర్బిట్రేషన్ అప్లికేషన్ వేయుటకు క్రెడిటర్స్ యొక్క అట్టి సమ్మతి అవశ్యకమని చేసిన తన అభర్ధనకి ఆసరాగా ప్రతివాది కోడ్ లోని ఏ ఇతర నిబంధనను ఈ కోర్టు దృష్టికి తేలేదు.

30. కోడ్ లోని అట్టి అవశ్యకతను విధించనందున, ఐ ఆర్ పి. అప్లికెంట్ యొక్క ప్రతినిధికి అప్లికేషన్ దాఖలు చేయుటకు ఇచ్చిన అధికారము సవ్యమైనది కాదని ప్రతివాది వ్యతిరేకించ జాలాడు. మరియు ఆ కారణముతో అట్టి అప్లికేషన్ ను కొట్టివేయమని కోరుట తగదు.

31. పైగా, నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ యొక్క ప్రధాన ధర్మసనము, న్యూఢిల్లీ, వారు తేది. 07-08-2017న జారీ చేసిన ఉత్తర్వులో కార్పొరేట్ డెట్టర్ ( దరఖాస్తు దారు)కు వ్యతిరేకముగా, దావా వేయుట ఆ ప్రొసీడింగ్స్ ను కొనసాగించుట ఏదేని కోర్టు, ట్రిబ్యునల్ ఆర్బిట్రేషన్ పెనల్ లేక ఇతర అధికార్ల తీర్పు, డిక్రీ లేక ఉత్తర్వులను అమలు చేయుటను నిషేధించాలని ఆదేశమిచ్చిరి, (క్లాజు 15(ఎ) యొక్క సదరు ఉత్తర్వు) అంతే గానీ, కార్పొరేట్ డెట్టర్ (దరఖాస్తు దారు ) మూడవ వ్యక్తియైన ప్రతివాది చెల్లించవలసిన సొమ్ము కొరకు వ్యతిరేకంగుయా ప్రొసీడింగ్స్ ను *కార్పొరేట్ డెట్టర్* ( దరఖాస్తు దారు) వేయుటకు నిషేడించలేదు.

32. కోడ్ ప్రకారము ప్రతివాది నుండి రావలసిన సొమ్మును రాబట్టుటకు, ప్రొసీడింగ్స్ జరిపించితే, దరఖాస్తు యొక్క క్రెడిటర్స్ అందరికి లాభదాయకముగా నుండును. అందువలన రావలసిన సొమ్మును తిరిగి పొందుటకు ఆర్బిట్రేషన్ విధానములో దరఖాస్తు దారు తీసుకొనే చర్యలను విచక్షణ గల ఏ క్రెడిటర్ కూడా వ్యతిరేకించడు.

33. తేది.15-05-2009నాడు ఎన్ సి ఎల్ టి వారు సి.ఎ. సంఖ్య.503(పిబి)2019లోని సి.పి.సంఖ్య.(ఐబి)-197(పిబి)/2017లో ఉత్తర్వును జారీ చేసిరి. కోడ్ లోని సెక్షన్ 30(6) ఆర్/డబ్ల్యు రెగ్గులేషన్ 39(4) ఆఫ్ ఇన్ సోల్ వెన్సీ ఎండ్ బ్యాంక్ రప్టసి బోర్డ్ ఆఫ్ ఇండియా ( ఇన్ సోల్ వెన్సీ రిజల్యూషన్ ప్రొసెస్ ఆఫ్ కొర్పోరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 క్రింద వేసిన అప్లికేషన్ లో అట్టి ఉత్తర్వును ఎన్ సి ఎల్ టి వారు జారీ చేసిరి, దరఖాస్తు దారు యొక్క క్రెడిటర్స్ లో ఒక క్రెడిటర్ - మెసర్స్ క్రిధాన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్స్, ప్రైవేట్ లిమిటెడ్ వారు సమర్పించిన రిజల్యూషన్ ప్లాన్ ను ఆమోదిస్తూ ఎన్ సి ఎల్ టి పై ఉత్తర్వుకు దరఖాస్తు దారు యొక్క క్రెడిటర్స్ కూడా బద్ధులై ఉండాలని తీర్మానించెను.

34. అందువలన ఈ విషయము దరఖాస్తుదారుకు అనుకూలముగానూ, ప్రతివాదికి వ్యతిరేకము గానూ, తీర్చబడినది మరియు ఎన్ సి ఎల్ టి వారి ప్రొసీడింగ్స్, ఆర్బిటేషన్ క్లాజును దరఖాస్తు దారు కోరుకొనకుండా అడ్డగించ జాలవని నేను తీర్మానించుచున్నాను."

50. పైన తెల్పిన కారణాల వలన వివాదాంశము 2- దరఖాస్తు దారుకు అనుకూలము గాను, ప్రతివాదికి వ్యతిరేకముగానూ తీర్చబడెను, ఆర్బిట్రేషన్ అప్లికేషన్ నిర్వహించదగినదిగా ప్రతివాది తెల్పిన అభ్యంతరము ఆమోదించబడదు.

51. **వివాదాంశము సంఖ్య:**3- ఫైనాన్షియల్ క్రెడిటర్స్, డెవలపర్ కంపెనీకి వ్యతిరేకముగా ఎన్ సి ఎల్ టి వారి వేసిన ఇన్ సాల్ వెన్సీ ప్రొసీడింగ్స్, ఒప్పందములోని క్లాజు

17.1.1.(Vi) మరియు (Vii) క్రింద దోషభరిత ఘటన అనియూ, అదే విధముగా ఎన్ ఫోర్స్ మెంట్ వారిచే ఈ కేసులోని కొంత భాగము ఆస్తిని జప్తు చేయుట కూడా ఒప్పందము లోని క్లాజు 17.1.1. (Viii) మరియు క్లాజు 17.1.3 క్రింద దోష భూయిష్ట చర్యలు వలన ఒప్పందమును నిపిలి వేయుటకు ప్రతివాదికి హక్కు కాలదనియూ, ఇట్టి వివాదాంశములు ఆర్బిటేటర్ పరిష్కరించలేడనియు ప్రతివాది తరపు న్యాయవాది, మూడవ వివాదాంశము విషయమై వాదించెను.

52. అనేక వివాదములు పార్టీల మధ్యతలెత్తినవనియు మరియు ప్రతివాది తన బాధ్యతలను నిర్వార్ధించుటలో ఆలస్యము మరియు లోపములు జరిగించినందుననూ, దరఖాస్తు దారు పరస్పర బాధ్యతలను నిర్వహించ లేక పోయెనని దరఖాస్తు దారు తరపు న్యాయవాది పేర్కొనెను. దరఖాస్తుదారు తరపు న్యాయవాది పైన చూపించిన లోపాల సంఘటనలను సూచించెను. ప్రతివాది తన బాధ్యతలను నిర్వర్తించుటలో జరిగిన లోపముల

వలన దరఖాస్తు దారు అనిశ్చయమైన గొడవలోనూ, వ్యయములోనూ తల వరకు మునిగిపోయేనని న్యాయవాది పేర్కొనెను. డెవలపర్ కంపెనీ వ్యాజ్యములో పోరాడుచుండాగా, ప్రతివాది తన ద్వారా జరిగిన లోపముల నుండి ప్రయోజనము పొందుతూ, ఒప్పందమును మరియు ఈ ఆర్బిట్రరిని నిలుపుదల చేయకూడదు.

53. తీర్పు నిచ్చు క్రమములోనే ఈ విషయము ఆర్బిట్రేటర్ గమనించలానీ, దాని ప్రాతిపదికగా క్లాజు 17.1.1.(Vi) మరియు (Vii) క్రింద లోపముల సంఘటనలను గుర్తించి, వాటిని రికార్డు చేయాలని నా యొక్క ఆలోచనాత్మక అభిప్రాయము.

54. ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్తరేట్ వారిచే కేసులోని కొంత భాగము ఆస్తిని జప్తు చేయుట లోప భూయిష్టమైన ఘటన. కౌంటర్ అఫిడవిట్ లోని పేరా గ్రాఫ్స్ 7 నుండి 15 వరకు గల అంశములు ఈ క్రింది ప్రభావమును చూపును.

" నేను గౌరవ పూర్వకముగా మనవి చేయునదేమనగా: విజిలెన్స్ మరియు ఎన్ ఫోర్స్ మెంట్ శాఖలవారు, ఈ ప్రాజెక్ట్ తోపాటు ఎపిహెచ్బి వారి జాయంట్ వెన్ చుర్ ప్రాజెక్ట్ కు సంబంధించిన అన్ని అంశములు అనగా వేలమును అప సవ్య విలువగా నిర్ణాయించుట, అనర్హులైన డెవలపర్స్ ను నియమించుట కనీస మీనాయింపు ధరను నిర్ణాయించకపోవుట, ఎల్ ఐ జి చేయుట, ప్రాజెక్ట్ ను పూర్తి చేయుటలో ఆలస్యము చేయుట మరియు డెవలపర్స్ ఏ ధరకు యూనిట్స్ ను కొనుగోలు దారులకు అమ్ముచున్నారు, ఆ విషయమును సవ్యంగానే రిపోర్టు చేయుచున్నారా మరియు సరియైన రెవెన్యూ వాటాను ఎపిహెచ్బికి చెల్లించుచున్నారా? మొదలగు వాటి గూర్చి విచారణ జరిపిరి. మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్ రాజ శేఖర్ రెడ్డి కుమారుడు శ్రీ వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి కి వ్యతిరేకముగా సమతుల్యముగా లేని ఆస్తులు/ డబ్బు హావాలా కేసులలో సిబిఐ, వారి పరిశోధనలలో భాగముగా, ఈ ప్రాజెక్ట్ లో కూడా పరిశోధన మొదలు పెట్టిరి. డబ్బు హవాలా నిరీధక చట్టము, 2002 క్రింద ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ వారు నిర్వహించిన పరిశోధన ఆధారముగా తేది.03-01-2018 నాటి తాత్కాలిక జప్తు ఉత్తర్వు ప్రకారము ప్రాజెక్ట్ లో గల నిరుపయోగమైన భూమిని, నేరము చేసి సంపాదించినదనియు, డబ్బు హవాలా నేరములో చిక్కుబడేనని జప్తు చేసిరని తెలుపుట అవసరము.

కౌంటర్ అఫిడవిట్ లో తెల్పిన పై అంశములు, ఆరోపణలు మాత్రమేననియు మరియు

తాత్కాలిక జప్తును మాత్రమే ప్రతివాది తరపు న్యాయవాది కోరెను. మరియు దరఖాస్తుదారు

తరపు న్యాయవాది వారి వాదనలో, కేసులో పరిశోధన పూర్తి కాలేదనియూ, వివాదాంశము

చివరి దశకు చేరలేదనియూ తెల్పిరి.

55. **వివాదాంశము 3 (ఎ):– వంచన మరియు** నేరపూరిత కేసు. స్విస్ టైమింగ్ లిమిటెడ్ (3 సూప్ర) కేసులోని తీర్పుపై దరఖాస్తు దారు తరపు న్యాయవాది ఆధారపడెను. ప్రతివాది ఛైర్మన్ – కామన్ వెల్త్ గేమ్స్ ఆర్గనైజింగ్ కమిటీ మరియు పిటిషనర్ యొక్క కొంత మంది అధికారులకు వ్యతిరేకముగా సిబిఐ క్రిమినల్ కేసును నమోదు చేసినందున, ఒప్పందములోని క్లాజులు 29 మరియు 34లో గల బాధ్యతా రాహిత్య క్లాజును లేవనెత్తదలచెను, అగ్రిమెంట్ పరముగా, అవినీతి, మోసము, ప్రముగా కుట్ర మరియు బలంవతము జరిగినప్పుడు అట్టి క్లాజు ప్రతివాది ఒప్పందమును నిలిపివేయుటకు అధికారమిచ్చును. ఆర్బిట్రేటర్ అట్టి, ఆరోపణలను సరిగా పరగణించనందున, ఆర్బిట్రల్ ట్రిబ్యునల్ ను నియమించకుండా, క్రిమినల్ ప్రొసీడింగ్స్ లోని నిర్ణయము కొరకు వేచి ఉండవలెను. సర్వోన్నత న్యాయస్థానము వారు పైన తెల్పిన వాదనను ఆమోదించకుండా, ఒకవేళ కక్షిదారుల మధ్య జరిగిన ఒప్పందములో ఆర్బిట్రేషన్ సూచన పొందుపరిస్తే, కోర్టులు

వివాదాలను ఆర్బిట్రేషనుకు సూచించుట తప్పని సరియని తీర్మానించెను. కాబట్టి, అట్టి ఒప్పందమును అమలు చేయుటకు నేరపూరిత కేసును నమోదు చేసిననూ, అది, వివాదాలాను ఆర్బిట్రేషన్ కు సూచించుటకు పూర్తి అవరోధము కాజాలదు. సర్వోన్నత న్యాయస్థానము ఇంకనూ ఇట్లు తీర్మానించెను: క్రిమినల్ ప్రొసీడింగ్స్ తో సమానముగా ఆర్బిట్రేషన్ ప్రొసీడింగ్స్ ను అనుమతించుట వలన ఏ కక్షిదారునికి గానీ అంతర్గతముగా పక్షపాతము జరిగే ముప్పు లేదు. ఎందుకనగా, ఆర్బిట్రల్ ట్రిబ్యూనల్ వారి తీర్మానములు క్రిమినల్ ప్రొసీడింగ్స్ నిరోధించలేవు. అంతిమముగా ఆర్బిట్రేషన్ ట్రిబ్యునల్ వారు అవార్డును జారీ చేసినప్పుడు క్రిమినల్ ప్రొసీడింగ్స్ లో శిక్ష విధించవలసినపుడు కాంట్రాక్టులో ఉన్న విధముగా, ఆధారిత కాంట్రాక్టు చెల్లదని తీర్మానించినపుడు, శిక్ష ఆధారముగా అవార్డును అమలు చేయుటను నిరోధించుటకు అవసరమైన కారణమును చూపవచ్చును.

సర్వోన్నత న్యాయస్థానము మరలా ఈ విధౌగా తెలిపెను. ఒకవేళ విషయమును ఆర్బిట్రేషనుకు సూచించకపోయినచో, క్రిమినల్ ప్రొసీడింగ్స్ ద్వారా విడుదల తీర్పునిస్తూ, ఆధారిత కాంట్రాక్టు చెల్లదని, తప్పించలేనిదని వాదించుటకు ఏ కారణమును చూపించలేని పరిస్థితిని కల్పించును, అప్పుడు ఆర్బిట్రేషనులో అనవసరమైన ఆలస్యము జరుగును. తీర్పులోని సమబంధిత సంగతులు ఈ క్రింద చూపబడినది:–

టుడే హోమ్స్ కేసు (2014)5 ఎస్.సి.సి.68)లో, పైన తెల్పిన ఈ కోర్టువారి పరిశీలనల దృష్ట్యా, *ప్రతివాదుల తరపు న్యాయవాది యొక్క అభ్యర్థనలను ఆమోదించుటకు* నాకు కారణము కన్పించలేదు. మరియు ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ కు మరియు వాది యొక్క ఇతర అధికారులకు వ్యతిరేకముగా క్రిమినల్ కేసు నమోదు చేయబడినందున, ఆర్బిట్రేషన్ కు సూచించుటకు ఈ కోర్టుకు అధికార పరిధి లేదు.

..........

28. ఆర్బిట్రేషన్ ను ప్రధమ దశలోనే ఆపివేయుట వలన, ఆర్బిట్రేషన్ కొరకు కక్షిదారుల ఒప్పందము యొక్క ఉద్దేశమే లయమగును, మరియు క్రిమినల్ ప్రొసీడింగ్స్ తో సమానముగా ఆర్బిట్రేషన్ ప్రొసీడింగ్స్ ను అనుమతించుట వలన, ఏ కక్షిదారునికి గానీ, అంతర్గతముగా పక్షపాతము జరిగే ముప్పులేదు. అంతిమముగా, ఆర్బిట్రేషన్ ట్రిబ్యునల్ వారు అవార్డును జారీ చేసినపుడు క్రిమినల్ ప్రొసీడింగ్సో్ల శిక్ష విధించుచూ, కాంట్రాక్టులో ఉన్న

విధముగా, ఆధారిత కాంట్రాక్టు చెల్లదని తీర్మానించినపుడు, అట్టి శిక్ష ఆధారముగా అవార్డును అమలు చేయుటను నిరోధించుటకు అవసరమైన కారణమును చూపవచ్చును. ఒకవేళ, విషయమును ఆర్బిట్రేషన్ కు సూచించకపోయినచో, క్రిమినల్ *ప్రొసీడింగ్స్* ద్వారా విడుదల తీర్పునిస్తూ, ఆధారిత కాంట్రాక్టు చెల్లదని, తప్పించలేనిదని వాదించుటకు చిన్న, లేక ఏ కారణమును చూపించలేని పరిస్థితిని *కల్పించును.* అప్పుడు ఆర్బిట్రేషనులో అనవసరమైన ఆలస్యము జరుగును.

29. వాది మరియు ప్రతివాది మధ్య జరిగిన ఒడంబడిక గూర్చి సిబిఐ వారు పరిశోధన జరిపిరి. వారి పరిశోధనలో భాగముగా, మొత్తము ఒరిజినల్ పత్రములను, రికార్డులను ప్రతివాది కార్యాలయము నుంచి సిబిఐ వారు స్వాధీనపర్చుకొనిరీ. పరిశోధన పూర్తి చేసి, ముందు గమనించినాట్లుగా క్రిమినల్ కేసు సి.సి.నెం.22/2011 ను నమోదు చేసిరి. ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ మరియు ఇతర అధికారులు మంజూరైన కాంట్రాక్టు ను వాదికి అనుకూలముగా త్రిప్పివేసి, నేరము చేసి నారని, క్రిమినల్ ట్రయల్ జరిగినందున వాదికి ఎలాంటి సొమ్ముకు చెల్లించరాదని వాదించిరి. అందువలన ఎలాంటి సొమ్మును చెల్లించరాదని వాదించిరి. అందువలన కక్షిదారుల మధ్య ఆరోపణల వివాదాల పరిష్కారము కొరకు ఆర్బిట్రల్ ట్రిబ్యునల్ ను ఏర్పరచుటకు ముందు, క్రిమినల్ ప్రొసీడింగ్స్ నిర్ణయము కొరకు వేచియుండుట యుక్తమైనది. ముందు పేరాలలో తెలిపిన కారణముల వలన నేను ప్రతివాది తరపు న్యాయవాది యొక్క అభ్యర్ధనలను అంగీకరించలేను.త్రాసులోని సూచీ, ఆర్బిటేషన్ ప్రొసీడింగ్స్ ను స్టాట్టు పర్చకుండా, ఆర్బిట్రేషన్ ప్రొసీడింగ్స్ ను కొనసాగించుటకు అనుమతికి అనుకూలముగానే మొగ్గు చూపుచున్నది.

56. "అమిత్ ***లాల్ చంద్ షా వర్సెస్ రిషబ్*** ఎంటర్ ప్రైజెస్ (2సుప్రా), కేసులో అంతకు

ముందు కేసు ***ఎ.అయ్యస్వామి వర్సెస్ ఎ.పరమశిములోని తీర్పుపై*** ఆధారపడి, సర్వోన్నత

న్యాయస్థానము వారు మోసము గూర్చి చేయు వట్టి ఆరోపణలు కక్షిదారుల మధ్య గల ఆర్బిట్రేషన్ ఒప్పంద ఫలితమును నిరార్ధకము చేయజాలవని మరియు ఒప్పందములోని షరతుల ప్రతి బింభించే వ్యాపార అవగాహనకు వ్యాపార నిపుణతను తెలియజేయుట కోర్టు వారి వీధి అనియు, ఎప్పుడైతే తీవ్రమైన మోసము జరిగినది ప్రశ్నలు నించునో అప్పుడు ఆర్బిట్రేషన్ ను తిరస్కరించవచ్చునని తిర్మణించెను.

[7] (2016) 10 ఎస్సిసి 386

సంబంధిత భాగము ఈ క్రింద ఇవ్వబడెను:

"34. చట్ట రీత్యా, ఆర్బిట్రేషన్ ఒప్పందము అనగా, ఒక ఒప్పడము చట్టప్రకారము అమల్ చేయబడవలెను. మరియు ఆర్బిట్రేషన్ ఒప్పందములో పొందుపర్చిన ఆర్బిట్రేషన్ క్లాజు ఆధారముగా ఆర్బిట్రేటర్ యొక్క అధికార పరిధి ఉండును. అయిననూ, ఒక కేసులో మోసము కారణముగా ఆర్బిట్రేషన్ ఒప్పందము భ్రష్టు పట్టినదని కక్షిదారులు ఆరోపించినపుడు, కోర్టు వారు కక్షిదారులను ఆర్బిట్రేషనుకు సూచించుటకు నిరాకరించవచ్చును. అయ్యస్వామి కేసు (2016) 10 ఎస్ సి సి 386)లో మోసము గూర్చిన వట్టి ఆరోపణలు చేసే అవి కక్షిదారుల మధ్య గల ఆర్బిట్రేషన్ ఫలితమును నిరార్ధకము చేయజాలవని ఆర్బిట్రేషన్ క్లాజును తప్పించ నక్కరలేవని, మోసము గూర్చిన చిన్న ఆరోపణలు కక్షిదారుల పరస్పర వ్యవహారములలో కలగజేసికొనినపుడు అవి సారి

సమానము చేయబడునని ఈ కోర్టు తీర్మానించెను.

న్యాయమూర్తి ఎ.కె. సిక్రి గమనించినదేమనగా, మోసము గూర్చి తీవ్రమైన ఆరోపణలున్న కేసులలో మాత్రమే వాస్తవమైన నేరపూరిత కేసుగా నుండును. మరియు అట్టి కేసులో, మోసము గూర్చి క్లిష్టమైన ఆరోపణలున్నపుడు, అట్టి మిశ్రమ వివాదాంశములను తగిన సాక్ష్యాధారాలను పరిశీలించి, సివిల్ కోర్టు మాత్రమే పరిష్కరించగలదు."

57. పైన తెల్పిన సర్వోన్నత న్యాయస్థానము వారి తీర్పు దృష్ట్యా, కేసులోని వాస్తవ పరిస్తితుల దృష్ట్యా, క్లాజు 17.1.1.(VIII) ఆధారముగా చేసిన వాదన అంగీకరించబడదు. మరియు ఆప్రకారముగా వివాదాంశము సంఖ్య.3(ఎ) పరిష్కరించబడెను.

58. **వివాదాంశము సంఖ్య:4–** ఈ వివాదము గూర్చి స్పెషల్ గవర్నమెంట్ ప్లీడర్ ఈ విధముగా వాదించిరి ' మంత్రి మద్లై ఉపసంఘము ఏర్పాటు చేయబడెను. అట్టి ఉపసంఘము దరఖాస్తు దారు యొక్క ఆభ్యర్ధనను మన్నించి, ఇరు పక్షాల వారికి తగిన అవకాశము నిచ్చి, గడువును పొడిగించేను. ప్రాజెక్ట్ ను కొనసాగించుటకు కొన్ని షరతుల ప్రకారము గడువును పొడిగించాలని సిఫార్సు చేసెను. అట్టి సిఫారసులను ప్రభుత్వము వారు ఆమోదించిరి, కాబట్టి,

దరఖాస్తు దారు అట్టి కమిటీ వారి అధికార పరిధిలో ఉన్నందున వెనుకకు తిరిగిపోలేడు. మరియు మంత్రిమండలి ఉపసంఘము వారి సిఫారసుల ఖచ్చితత్వమును లేక ఇతరత్రా విషయాలను ఆర్బిట్రేటర్ నిర్ణాయించలేడు. అందువలన ఆర్బిట్రేషన్ అప్లికేషన్ నిర్వహించబడదు. అగ్రిమెంట్ లో గల ఆర్బిట్రెషన్ క్లాజు వివాదమునకు సఖ్యమైన పరిష్కారము నిచ్చును. మరియు ఈ ప్రక్రియ సఖ్యమైన పరిష్కారము కొరకు అతి మంచి చర్యగా చెప్పబడినది.

59. దరఖాస్తు దారు యొక్క వేదన్ ఏమనగా, ప్రతివాది- టి హెచ్బి తేదీ.22-03-2006 నాటి ఒప్పందము ప్రకారము తన బాధ్యతలను నిర్వార్తించుటలోనూ, మరియు దాని మూలముగా ఏర్పడిన వివాదాంశములను పరిష్కరించుటలోను విఫలమయేనని అందువలన దరఖాస్తు దారు ప్రాజెక్టు ను పూర్తి చేయలేకపోయేనని తెలియజేసెను. దరఖాస్తు దారు లేవనెత్తిన వివాదాంశములు, వాస్తవాలను వివరించునపుడు చూపబడినవి.

అందువలన వాటిని తిరిగి చూపుట లేదు. దరఖాస్తు దారు కేసు ఏమనగా– ప్రతివాది – టిహెచ్ బి తేది.21-04-2015 నాడు నోటీసు జారీ చేసి, కొన్ని వివరణలు కోరుతూ, డెవలప్ మెంట్ ఒప్పందమును ఎందుకు నిలుపుదల చేయకూడదు కారణము చూపమనెను. తేది. 26-05-2015 న దరఖాస్తు దారు అట్టి నోటీసుకు వివరణాత్మక సమాధానము నొసగెను. పిటిషనర్ బాధ ఏమనగా, దరఖాస్తు దారు లేవనెత్తిన వివాదమును పరిష్కరించకుండా తేది 08-06-2016 నాడు ప్రతివాది షోకాజ్ నోటీసు జారీ చేస్తూ, కాంట్రాక్టును నిలిపివేసెను. ఒప్పందములోని క్లాజు 20-1 క్రిందఇరు పక్షాల వారు ఆమోదించిన డిస్ ప్యూట్ రిజల్యూషన్ మెకానిజమ్ ను పాటించకుండా కాంట్రాక్టు నిలుపదల కొరకు అంతిమ షోకాజ్ నోటీసులను ప్రతివాది షోకాజ్ నోటీసును సవాల్ చేస్తూ, డబ్ల్యూ.పి. సంఖ్య.22032/2016ను దాఖలు చేసెను. అట్టి రిట్ పిటిషన్ లోని కౌంటర్ అఫిడవిట్ లో దరఖాస్తు దారు యొక్క లోపములాను ప్రతివాది చూపించుచూ, ఒప్పందములోని షరతుల ప్రకారము కాంట్రాక్టును

నిలిపి వేయుటకు దరఖాస్తు దారుకు అంతిమియా షోకాజ్ వలన లోపములు జరిగేనని తెలిపినని, కౌంటర్ అఫిడవిట్ లోని అంశములు గమనించినపుడు కూడా తెల్పబడినవి. దరఖాస్తు దారు వలన లోపములు జరిగెనని తెల్పినవి, కౌంటర్ అఫిడవిట్ లోని అంశములు గమనించినపుడు కూడా తెల్పబడినవి.

60. పైన తెల్పిన వాస్తవములు, పరిస్థితుల దృష్ట్యా, తేది.20-09-2016 నాడు ఈ కోర్టు డబ్ల్యూ.పి.సంఖ్య.22032ను పరిష్కరించెను. పైన చూపిన ఉత్తర్వును చదివినపుడు ఈ విధముగా విదితమగును ప్రతివాది - టిహెచ్బి, తేది.22-03-2006 నాటి ఒప్పందములోని క్లాజు 20లోని షరతులైన డిస్ ప్యూట్ రిజల్యూషన్ ప్రోటోకాల్ ను పాటించకుండా, తేది.08-06-2016 నాడు కాంట్రాక్టు ను నిపులుదల చేస్తూ షోకాజ్ నోటీసును జారీ చేసినందున దాఖాస్తుదారు రిట్ పిటిషన్ దాఖలు చేసెననియూ మరియు ఈ

కోర్టువారు ఇరు పైపుల న్యాయవాదుల మానవులను పరిగణించి మరియు ప్రభుత్వము వారు తేది.16-05-2016 నాడు నాటి జి.వో.ఎం.ఎస్.సంఖ్య.1061 ద్వారా కమిటీని ఏర్పర్చిన దానిని కూడా గమనించి, దాఖాస్తుదారు యధేచ్చగా కమిటీ వారికి మనవి చేసుకోవచ్చునియూ, అట్టి కమిటీ వారం తగిన నిర్ణయము చేసేదరని ఈ కోర్టు అభిప్రాయమని తీర్మానించిరి.

61. అట్టి కమిటీ వారు, లేవనెత్తబడిన వివాదాంశమును పరిష్కరించలేదని దాఖాస్తుదారు తన బాధను తెలిపెను. అయిననూ, కొన్ని షరతులకు లోబడి, గడువును పొడిగించెననియూ, తేది.07-02-2019 నాటి ప్రొసీడింగ్స్, లెటర్ నెం.758/హెచ్చి & ఓపి.ఎ1/ 2019-1 ప్రకారము ప్రభుత్వము వారు అట్టి సిఫారసులను ఆమోదించినరని దాఖాస్తుదారు తెలిపెను. అట్టి సిఫారసులు ప్రాయశ్చిత్త స్వభావములో నున్నవనీయు, కాబట్టి అంగీకారము కాదనియూ, వివాదమును పరిష్కరించుటకు ఆర్బిట్రేషన్ క్లాజును

కోరుచున్నానని దాఖాస్తుదారు తెలిపెను.

62. పైన తెల్పిన పరిస్థితుల దృష్ట్యా మంత్రి మండలి ఉపసంఘమును ఏర్పరచుట, దాఖాస్తుదారు మానవులను కమిటీకి నివేదించుట, అట్టి కమిటీ సిఫారసు చేయుట మరియు ప్రభుత్వము వాటిని ఆమోదించుట అనునవి ముందు గానే గమనించినందున, వాటిని, ఒప్పందములోని క్లాజు 20లో పొందుపర్చిన డ్రిస్ ఫ్యూట్ రిజల్యూషన్ మెకానిజము వివాద పరిష్కార సాధనము క్రింద జరిగిన లావా దేవిల ప్రక్రియగా చూడవలెను. అట్టి సిఫార్సులను దాఖాస్తుదారు విభేదించుచూ, తన బాధ నివారణ కాలేదని వాదించుచున్నందున, ఆ విషయమునకు సంబంధించినంత వరకు దానిని ఆర్బిట్రల్ ట్రిబ్యునల్ పరిగణించవలెను.

సవరణ చట్టము సంఖ్య. 3/2016 వలన, చట్టములోని సెక్షన్ 11 నకు సబ్ సెక్షన్ 6-ఎ కలపబడి, తేది.23-10-2015 నుండి అమలులోనికి వచ్చినది. అట్టి నిబంధన

ప్రకారము, ఒక ఆర్బిట్రేషన్ అప్లికేషన్ లోని వివాదాంశము పరిశీలించాలంటే ఆర్బిట్రేషన్ ఒప్పందము ఉనికి ఉండుట అవశ్యమైయున్నది. మరియు అంతకుమించి ఎక్కువగానీ, తక్కువ గానీ కాదు. సెక్షన్ 11 (6-ఎ) గూర్చి పరిశీలించి, సర్వోన్నత న్యాయస్థానము వారు మాయావతి ట్రేడింగ్ (పి) లిమిటెడ్ వర్సెస్ ప్రద్యుయత్ దేబ్ బర్మన్ కేసులో ఈ విధముగా తీర్మానించిరి: ***సవరణ చట్టము 2015 ద్వారా కలపబడి తేది.23-10-2015 నుండి అమలులోనికి వచ్చిన సెక్షన్ 11(6-ఎ) ప్రకారము, కోర్టువారు ఆర్బిట్రేషన్ ఒప్పందము ఉనికిలో ఉండుటగూర్చి మాత్రమే పరిశీలించవలెను. అంతే గానీ, అంతకంటే ఎక్కువ గాని, తక్కువ గానీ పరిశీలించరాదు. మరియు మిగిలిన అన్ని ప్రాధమిక వివాదాంశములను ఆర్బిట్రేటర్ నిర్ణయానికే వదిలివేయవలెను.*** అందు మూలముగా, ఇరువైపుల కక్షిదారులు లేవనెత్తిన వారి హక్కులలోని యోగ్యతలను ఈ అప్లికేషన్ లో పరిగణించబడవు. మరియు వాటిని ఆర్బిట్రేటర్ సమక్షములో తెలుపగలరు.

63. మరియు అట్టి దాని దృష్ట్యా ప్రతివాది- టి హెచ్చి కూడా, దాఖాస్తుదారు భూమిని తిరిగి ఇచ్చివేయాలని కోరుచున్నాడు. మరియు ఇరు పక్షాల వారికి ప్రయోజనార్ధము మరియు న్యాయము జరుపుట కొరకు, వీలైనంత త్వరగా వివాదమును ఆర్బిట్రేషన్ కు పరిష్కారము కొరకు సూచించవలెను. ఏలాయనగా, ఎన్నో ఏళ్లుగా దావా కొనసాగుచూన్నందున రెగ్యులర్ సివిల్ సూట్ తో పోల్చినప్పుడు ఆర్బిట్రేషన్ ద్వారా వేగవంతమైన పరిష్కారము దొరుకును.

64. ఒప్పందములోని క్లాజు 20 ప్రకారము, ఒకవేళ వివాదము చర్చల ద్వారా పరిష్కారము కానప్పుడు, ఇరు వైపుల కక్షిదారులు ఎదురు కక్షిదారులకు లిఖిత నోటీసును పంపించవలెను. అప్పుడే ఆర్బిట్రేషన్ క్లాజు 20లోని మిగిలిన నిబంధనలు వర్తించును.

[8] (2019) 8 ఎస్సిసి 714

65. తేది.22-03-2006 నాటి డెవలప్ మెంట్ అగ్రి మెంట్ ను బట్టి ఏర్పడిన

విబేధమును దాఖాస్తుదారు లేవనెత్తిననూ, అది పరిష్కారము కాలేదు. అందువలన దాఖాస్తుదారు అగ్రిమెంట్ లోని క్లాజు 20-2 క్రింద ఆర్బిట్రేషన్ క్లాజును కోరుచూ తేది.18-03-2006 నాడు నోటీసు జారీ చేసెను. కానీ, ప్రతివాది- టి హెచ్బి , తన తరపున ఆర్బిట్రేషన్ ను నియమకాము చేసి కొనుటకు వ్యతిరేకించెను మరియు తేది. 16-04-2019న రిప్లై నోటీసును పంపెను. కావున ప్రస్తుత ఆర్బిట్రేషన్ అప్లికేషన్ దాఖలు చేయబడెను. కేసులోని వాస్తవములు మరియు పరిస్థితులను బట్టి, వివాదమును ఆర్బిట్రేషన్ కు సూచించుట యుక్తమని నా ప్రగడా అభిప్రాయము. ఆ ప్రకారముగా వివాదాంశము సంఖ్య.4 దాఖాస్తుదారుకు అనుకూలముగా పరిష్కరింపబడెను.

66. యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ ఎం.పి. గుప్తా, యూనియన్ ఆఫ్ ***ఇండియా వర్సెస్ వి.ఎస్.ఇంజనిరింగ్ (పి) లిమిటెడ్ మరియు ' యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ సింగ్ బ్యాల్ ప్రదీప్ వినోద్ కన్స్ స్ట్రక్షన్ కంపెనీ" కేసులలో రిపోర్టు కాబడిన తీర్పులలో, సర్వోన్నత***

న్యాయస్థానము వారు- పేరుతో ఆర్బిటేటర్లు నియామకాము గూర్చి ఒప్పందములో విశేషముగా పొందుపర్చినపుడు, కాంట్రాక్టు యొక్క షరతుల రీత్యా ఆర్బిట్రేటర్ నియామకాము జరాగవలెనని తీర్మానించెను. ప్రస్తుత కేసులో ఒప్పందములోని ఆర్బిట్రేషన్ క్లాజు నెం.20.2 క్రింద, ఇరు వైపుల కక్షిదారులు ఒక్కొక్కరు ఒక ఆర్బిట్రేటరును నియమించుటకును, ఆ ఇద్దరు ఆర్బిట్రేటర్లు మూడవ ఆర్బిట్రేటరు నియమించుటకు, అట్టి మూడవ ఆర్బిట్రేటరు అధ్యక్ష ఆర్బిట్రేటర్ గా ఉండుటకును ఆమోదించిరి. అందుచేత, ఆర్బిట్రేటర్ల నియామకము ఒప్పందములోని షరతుల ప్రకారము జరుగును.

67. పైన తెల్పిన కారణముల వలన ఆర్బిట్రేషన్ అప్లికేషన్ ఆమోదించబడెను.

68. పూర్వపు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల ఉన్నత న్యాయస్థానము, హైదరాబాద్ యొక్క పూర్వపు న్యాయమూర్తి శ్రీ కే. సి.భాను గారిని దరఖాస్తు దారు తరపున

ఆర్బిట్రేటర్ గా నియమించెను. పూర్వపు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల ఉన్నత న్యాయస్థానము, హైదరాబాద్ లోని పూర్వపు న్యాయమూర్తి శ్రీ జి.వి.సీతాపతి గారిని ప్రతి వాది తరపు ఆర్బిట్రేటర్ గా నియమించెను.

69. అధ్యక్ష ఆర్బిట్రేటర్ గా ఉండబోవు మూడవ ఆర్బిట్రేటర్ యొక్క నియమకామును పైన తెల్పిన ఆర్బిట్రేటర్లు క్లాజు 20.2.2.లో విధించిన పద్ధతి ప్రకారము జరుపవలెను. ఆ విధముగా నియాయమించబడిన ఆర్బిట్రేటర్లు చట్టరీత్యా అవార్డును జారీ చేయవలెను.

70. విజ్ఞులైన ఆర్బిట్రేటర్లు, చట్టము 3/2016 ద్వారా కలపబడి, తేది.23-10-2015 నుండి అమలులో నున్న చట్టము, 1996 లోని నాల్గవ షెడ్యూల్ లోని నిర్ధిష్ట రేట్ల ప్రకారము ఫీజును పొందుటకు అర్హులు. అట్టి ఇరుపైపుల కక్షిదారులు సమాన భాగములుగా

చెల్లించవలెను.

71. తాత్కాలిక అప్లికేషన్లుంటే, అవి కూడా పరిష్కరించబడెను. ఖర్చుల గూర్చి ఉత్తర్వులు లేవు.

72. కేసును ముగించక ముందు ఈ క్రింది విషయమును స్పష్టపరచుట అవశ్యకము ఇరు పక్షాల కక్షిదారులు వివాదాంశములన్నిటిని ఆర్బిట్రేటర్స్ సమక్షములో నివేదించుటకు అనుమతించబడిరి మరియు ఆర్బిట్రేటర్స్ అట్టి అంశములను వాటి యోగ్యత పైననూ, చట్ట రీత్యా, అవార్డును జారీ చేయవలెను. మరియు ఈ ఉత్తర్వులో వ్యక్త పర్చిన ఎలాంటి అభిప్రాయములు, గమనికలు ఆర్బిట్రేటర్స్ జారీ చేసే అవార్డుపై ప్రభావము చూపరాదు.

తేదీ: 09-06-2020 ---------------------------

గమనిక: ---------------------------

------------------ -

1. ఎల్ఆర్ కాపీని గుర్తించాలి.
2. **ఈ ఆదేశం యొక్క కాపీని గుర్తించడానికి కార్యాలయం**: **న్యాయమూర్తి ఎ.రాజశేఖర్ రెడ్డి**

(i) జస్టిస్ కె. సి. భాను,

తెలంగాణ రాష్ట్రం కోసం హైదరాబాద్ మరియు పూర్వపు హైకోర్టు ఆఫ్ జ్యుడికేచర్ మాజీ న్యాయమూర్తి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,

ఆర్/ఓ విలేజ్ నెం. 43, ఆడిటీ రాయల్ పామ్స్, గేటెడ్ కమ్యూనిటీ,

7 టోంబ్స్ గేట్ ఎదురుగా రోడ్డు, షేక్పేట, హైదరాబాద్ -8 గా నిర్ణయించారు.

(ii) శ్రీ జస్టిస్ జి. వి. సీతాపతి,
ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఆర్/ఓ డి నెం. 5-8-30/34, గోవర్ధనపురి గార్డెన్స్, యాప్రాల్, సికింద్రాబాద్ -87 వద్ద ట్రేడవుతోంది.

B/O avs